# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..

సంపుటి : 2 సంచిక : 238 ఆదివారం 10 మార్చి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri



విలేకరులు కావలెను

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను


# అభివృద్ధిలో రాజీపడబోం



- అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- బైరామల్ గూడ ఫ్లైఓవర్‌ని ప్రారంభం
- హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగిస్తాం
- "రూ.50 వేల కోట్లతో మూసీనదిని ఆధునికీకరిస్తాం
- శంషాబాద్ నిర్మించింది కాంగ్రెస్ పార్టీనే

**హైదరాబాద్:**

ఎల్బీనగర్ వాసులు ఏళ్లుగా ఎదురుచూస్తున్న బైరామల్ గూడ మల్టీలెవల్ ఫ్లైఓవర్ శనివారం వినియోగంలోకి వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మంత్రులు శ్రీధర్ బాబు, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ తదితరులు ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగిస్తామని.. ఇందులో రాజీపడబోమని సీఎం అన్నారు. "రూ.50 వేల కోట్లతో మూసీనదిని ఆధునికీకరిస్తాం. శంషాబాద్ నిర్మించింది కాంగ్రెస్ పార్టీనే. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. 2018 లో కొడంగల్ లో ఓడిపోతే... నన్ను మల్కాజిగిరి ఎంపీగా %బాదీ% నగర్ ప్రజలు 30 వేల మెజార్టీ ఇచ్చి గెలిపించారు. మీరు ఎంపీ గా గెలిపిస్తే పీసీసీ అధ్యక్షుడిని అయ్యా. ఆ తర్వాత సీఎం అయ్యా. ఇదంతా మీ అభిమానం. మిమ్మల్ని ఎప్పటికీ మరిచిపోను.

-మిగతా3లో



# వారికి మాత్రమే ఇస్తాం

- రైతుబంధుపై మల్లు భట్టి విక్రమార్క కీలక ప్రకటన
- కొండలు, గుట్టలు, రోడ్లకు తాము రైతుబంధు ఇవ్వకూడదని నిర్ణయించుకున్నామని వెల్లడి
- ప్రస్తుతం 4 ఎకరాల లోపు ఉన్న వారికి రైతు బంధు ఇస్తున్నామన్న మల్లు భట్టి
- త్వరలో 5 ఎకరాల లోపు ఉన్న వారికి ఇస్తామని స్పష్టీకరణ
- వ్యవసాయం చేసే వారికే రైతుబంధు ఇస్తామన్న మల్లు భట్టి
- విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి

**హైదరాబాద్**

రైతుబంధుకు సంబంధించి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. కొండలు, గుట్టలు, రోడ్లకు తాము రైతుబంధు ఇవ్వకూడదని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రస్తుతం రైతుబంధును పాత డేటా ప్రకారమే ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 4 ఎకరాల లోపు ఉన్న వారికి రైతు బంధు ఇస్తున్నామని... త్వరలో 5 ఎకరాల లోపు ఉన్న వారికి ఇస్తామన్నారు. వ్యవసాయం చేసే వారికే రైతుబంధు ఇస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ పంపులకు మీటర్లు పెట్టేది లేదన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళను మహాలక్ష్మిగా భావించి గౌరవిస్తున్నామన్నారు. స్వయం సహాయక బృందాలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఈ నెల 11వ తేదీన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. 12వ తేదీ నుంచి ఇందిరా క్రాంతి పేరుతో మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చే పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. కాళేశ్వరం, కొన్ని విద్యుత్ ప్రాజెక్టులను తాము నిరర్థక ఆస్తులుగా వదిలేయమని వెల్లడించారు. గృహలక్ష్మిపై కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ఛార్జీలు కూడా పెంచబోమని హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే ఇప్పుడు ఎక్కువ విద్యుత్ వినియోగం జరుగుతున్నా తాము ఇస్తున్నామన్నారు. మరింత కరెంట్ వినియోగం

-మిగతా3లో

## ఎలక్షన్ షెడ్యూల్.. తెరపైకి కొత్త తేదీలు!



- సోమవారం నుంచి బుధవారం వరకు జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికల సంఘం పర్యటన
- పర్యటన ముగిసిన తరువాత లోక్‌సభ ఎన్నికల తేదీలను వెల్లడించే అవకాశం
- 2024 సెప్టెంబర్ లోపల జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే సుప్రీంకోర్టు ఆదేశం
- ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత దేశంలో ఎలక్షన్ కోడ్ అమల్లోకి

## హైకమాండ్ నుంచి కిషన్‌రెడ్డికి పిలుపు

- తెలంగాణలో మెజారిటీ సీట్లు సాధించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం
- మిగిలిన 8 మంది అభ్యర్థులను కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం
- జాయినింగ్ అనేది నిరంతర ప్రక్రియ..
- చాలా మంది చేరుతున్నారన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఢిల్లీ వెళ్తున్నాం



**హైదరాబాద్**

కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డికి అధిష్ఠానం నుంచి పిలుపు రావడంతో ఈ రోజు మధ్యాహ్నం ఆయన ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో మెజారిటీ సీట్లు సాధించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మిగిలిన 8 మంది అభ్యర్థులను కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం తర్వాత ప్రకటిస్తామని వెల్లడించారు.

-మిగతా3లో

## ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలి

- సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ
- ఎల్ఆర్ఎస్‌ను ఎలాంటి చార్జీలు లేకుండా అమలు చేయాలి
- ఎల్ఆర్ఎస్ అంటే దోపిడీ అన్న మీరు.. ఈరోజు ప్రజలనెందుకు దోపిడీ చేస్తున్నారో వివరించాలి
- గతంలో ఇచ్చిన మాటను తప్పినందుకు, ప్రజలకు అబద్ధాలు చెప్పినందుకు ప్రజలను క్షమాపణ కోరాలి



**హైదరాబాద్**

ఎల్ఆర్ఎస్‌ను ఎలాంటి చార్జీలు లేకుండా అమలు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ రాశారు. గతంలో మీతో సహా, మీ సహచర మంత్రులు చెప్పిన మాటలు, హామీలను దృష్టిలో ఉంచుకొని ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలని లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన మాటను తప్పినందుకు, ప్రజలకు అబద్ధాలు చెప్పినందుకు ప్రజలను క్షమాపణ కోరాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ అంటే దోపిడీ అన్న మీరు.. ఈరోజు ప్రజలనెందుకు దోపిడీ చేస్తున్నారో వివరించాలనీ డిమాండ్ చేస్తున్నాం. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల

-మిగతా3లో



## 'న్యాయానికి మొదటి అడుగు' కులగణన

- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే హామీలన్నీ నెరవేరుతాయి
- పేదలు ఎవరని మనం ఎప్పుడైనా ఆలోచించామా..?
- ఎంతమంది పేదలు ఉన్నారు. వారంతా ఏ స్థితిలో ఉన్నారు
- వీటన్నింటిని తెలుసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది
- కుల గణనలో 88 శాతం మంది పేదలు
- ఉన్నట్లు తెలిసిందని రాహుల్ గాంధీ వెల్లడి


## తెలంగాణలో స్కిల్ కేంద్రాల ఏర్పాటు

- టాటా టెక్నాలజీస్‌తో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం
- 65 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు ఒప్పందం
- 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులను నిర్వహించనున్న టాటా టెక్నాలజీస్
- నైపుణ్యాలు పెంచేలా బ్రిడ్జి కోర్సుల నిర్వహణ
- ఎంవోయూపై సంతకాలు చేసిన టాటా, ప్రభుత్వ ప్రతినిధులు



# ఆ బ్యాటరీలు మన నెత్తిన పడతాయా?

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం( ఐఎస్ఎస్) నుంచి మూడు టన్నుల బరువైన తొమ్మిది బ్యాటరీలు నేడు (శనివారం) భూమిపైకి దూసుకురానున్నాయి. 2021లో ఐఎస్ఎస్ నుంచి వేరుపడిన ఈ బ్యాటరీలు ఇప్పుడు భూమిపై పడనున్నాయి. దీనిపై పలువురు శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
అత్యంత బరువైన ఎక్స్‌పోజ్డ్ ప్యాలెట్ 9 (ఈపీ9)ను 2021, మార్చి లో అంతరిక్ష కేంద్రం నుంచి తొలగించారు. దీనిని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి పైకి విసిరిన అత్యంత భారీ వస్తువుగా గుర్తించారు. ఉపయోగించిన లేదా అనవసరమైన పరికరాలను ఈ విధంగా పారవేయడం అంతరిక్ష కేంద్రంలో సాధారణంగా జరుగుతుంటుంది. ఇవి భూ వాతావరణంలో ఎటువంటి హాని లేకుండా కాలిపోతాయి. ఈపీ9 దూసుకువచ్చే ముందు జర్మనీలోని నేషనల్ వార్నింగ్ సెంటర్ పౌర రక్షణ, విపత్తు ఉపశమనం కోసం ఈ సమాచారాన్ని విడుదల చేసింది. 'మార్చి 8 మధ్యాహ్నం నుంచి, మార్చి 9 మధ్యాహ్నం మధ్య భారీ అంతరిక్ష శకలం భూ వాతావరణంలోకి ప్రవేశించనుంది' అని తెలిపింది. హార్వర్డ్-స్మిత్సోనియన్ సెంటర్ ఫర్ ఆస్ట్రోఫిజిక్స్‌కు చెందిన ఖగోళ శాస్త్రవేత్త జోనాథన్ మెక్‌డోవెల్ చేసిన సోషల్ మీడియా పోస్ట్‌లోని వివరాల ప్రకారం ఈ ఖగోళ వ్యర్థాలు మార్చి 9న ఉదయం 7:30 నుంచి మార్చి 9 ఉదయం 3:30 మధ్య భూ వాతావరణంలోకి ప్రవేశించనున్నాయి. పలు నివేదికల ప్రకారం ఈ బ్యాటరీలు భూమికి ఎటువంటి హాని కలిగించవు. ఎందుకంటే అవి భూ వాతావరణంలోకి ప్రవేశించగానే, కాలిపోయి బూడిదగా మారతాయి. అయితే వాటిలోని కొన్ని శకలాలు భూమికి చేరవచ్చు. అయితే వీటి వలన భూమికి ఎలాంటి హాని జరగదని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ చెబుతోంది.




యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ అంతరిక్షం నుంచి దూసుకు వస్తున్న ఈ బ్యాటరీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. అయితే ఇవి ఎక్కడ, ఎప్పుడు పడతాయనే దానిపై పలు అంచనాలు వేస్తోంది. దీనిపై ఖచ్చితమైన సమాచారం ఏజెన్సీకి ఇంకా అందుబాటులో రాలేదు. వాతావరణం తీరుతెన్నుల కారణంగా ఈ బ్యాటరీలు భూమిపై పడే ప్రాంతాన్ని ఖచ్చితంగా చెప్పడం శాస్త్రవేత్తలకు అసాధ్యంగా మారింది. అంతరిక్షం నుంచి భూమిపైకి శకలాలు దూసుకు రావడం కొత్తేమీ కాదు. ప్రతిరోజూ ఉపగ్రహాల నుండి వ్యర్థాలు భూమిపై పడుతుంటాయి. కొన్ని వేల సంవత్సరాలుగా ఇలా జరుగుతోంది. అయితే భారీ బ్యాటరీలు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుండి భూమికి దూసుకు వస్తున్నప్పుడు శాస్త్రవేత్తలలోనూ ఆందోళన నెలకొనడం సహజం. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులో ఉంది. ఇది అంతరిక్ష శాస్త్రవేత్తల పరిశోధనా కేంద్రం. ఇది అమెరికా, రష్యాతో సహా అనేక దేశాల ఉమ్మడి ప్రాజెక్ట్. శాస్త్రవేత్తల బృందం అంతరిక్ష సంబంధిత ప్రయోగాలను ఇక్కడ నిర్వహిస్తుంటుంది. అంతరిక్షంలో మరో అంతరిక్ష కేంద్రం కూడా ఉంది. దానిని చైనా నిర్మించింది.

# ఎలక్షన్ షెడ్యూల్.. తెరపైకి కొత్త తేదీలు!

భారత ఎన్నికల సంఘం సోమవారం నుంచి బుధవారం వరకు జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించనుంది. బుధవారం పర్యటన ముగిసిన తరువాత లోక్‌సభ ఎన్నికల తేదీలను వెల్లడించే అవకాశం ఉందని సమాచారం. ఈ ప్రకటన గురువారం లేదా శుక్రవారం వెలువడే అవకాశం ఉంది.
2024 సెప్టెంబర్ లోపల జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో అక్కడ లోక్‌సభ ఎన్నికలతో పాటు, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించడానికి సాధ్యమవుతుందా.. లేదా అని పరిశీలించాలని కూడా కేంద్రం ప్యానెల్‌ను కోరింది. ఈ కారణంగానే ఎన్నికల సంఘం పర్యటనకు సిద్ధమైంది. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత దేశంలో ఎలక్షన్ కోడ్ అమల్లోకి రానుంది. ఎలక్షన్ కోడ్ అమల్లోకి రాకముందే.. యుద్ధ ప్రాతిపదికన పార్టీలు వాగ్దానాలు చేయడం, ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు చేయడం వంటివి చేస్తున్నాయి. ఇక జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికల విషయానికొస్తే.. అక్కడ 2024లో చివరి సారిగా అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ తరువాత కేంద్రం ప్రత్యేక హెూదాను కల్పించే ఆర్టికల్ 370 రద్దు చేసింది. దీంతో జమ్మూ %డ% కాశ్మీర్, లడఖ్ అనే రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఏర్పడ్డాయి. ఆర్టికల్ 370 రద్దును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా, సుప్రీంకోర్టు గత ఏడాది డిసెంబర్‌లో జమ్మూ కాశ్మీర్‌లో సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్ర



ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ.. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర హెూదాను త్వరగా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో మెహబూబా ముఫ్తీ నేతృత్వంలోని పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (%ూణూ%), బీజేపీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఆ తరువాత బీజేపీ తన మద్దతును ఉపసంహరించుకోవడంతో 2018లో అక్కడి ప్రభుత్వం కుప్పకూలిపోయింది. అప్పటి నుంచి జమ్మూ కాశ్మీర్‌లో ప్రజలచేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వం ఏర్పడలేదు. ఎన్నికలు నిర్వహిస్తే.. ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందనే విషయం ఇక త్వరలోనే తెలుస్తుంది

## అవన్నీ అసత్యాలే.. తేల్చి చెప్పేసిన మాయావతి



రానున్న లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ ఒంటరిగానే పోటీ చేయనుంది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత్రి మాయావతి తేల్చి చెప్పేశారు. తమ పార్టీ పొత్తుతో వెళ్తుందని వస్తున్న వదంతులన్నీ అబద్ధమని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' (గతంలో ట్విటర్)లో ఈ మేరకు మాయావతి పోస్ట్ చేశారు. 'రానున్న లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలలో బీఎస్పీ తన సొంత బలంతో పోటీ చేస్తుంది. ఇందుకోసం పార్టీ పూర్తి సన్నద్ధత, బలంతో ఉంది. ఇటువంటి పరిస్థితిలో పొత్తులు, మూడవ ఫ్రంట్ ఏర్పాటు గురించి వస్తున్నవి తప్పుడు వార్తలు. ఇలాంటి వార్తలతో మీడియా తన విశ్వసనీయతను కోల్పోకూడదు. ప్రజలు కూడా జాగ్రత్తగా గమనించాలి' అని తన పోస్ట్‌లో రాసుకొచ్చా రు. ఉత్తరప్రదేశ్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రణాళికల గురిం చి మాయావతి పేర్కొంటూ.. "ముఖ్యంగా యూపీలో బీఎస్పీ ఒంటరిగా ఎన్నికలలో పోటీ చేస్తుండటంతో ఇతర పక్షాలు అసహనానికి గురవుతున్నాయి. అందుకే రోజూ రకరకాల పుకార్లు పుట్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే బహుజన వర్గాల ప్రయోజనాల దృష్ట్యా ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలనే బీఎ?స్పీ నిర్ణయం దృఢమైనది" అన్నారు.

# మిజోరాం మొదటి మహిళా స్పీకర్




అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ఈశాన్య రాష్ట్రం మిజోరాం రాజకీయాల్లో చరిత్రాత్మక ఘట్టం చోటుచేసు కుంది. 40 మంది సభ్యులున్న మిజోరాం రాష్ట్ర అసెంబ్లీకి మొట్ట మొదటి సారిగా ఓ మహిళ స్పీకర్‌గా నియమి తులయ్యారు. జోరెమ్ పీపుల్స్ మూవ్‌మెంట్ నాయకురాలు, ఎమ్మెల్యే బారిల్ వన్నెహసాంగి మార్చి 7న జరిగిన అసెంబ్లీ సెషన్‌లో స్పీకర్ స్థానాన్ని అధిష్టించారు. మిజోరాం అసెంబ్లీకి ఇది ఒక ముఖ్యమైన చారిత్రక మైలురా యి అని రాష్ట్ర ముఖ్యమంత్రి, జోరెమ్ పీపుల్స్ మూవ్‌మెంట్ అగ్రనేత లాల్దుహెూమా పేర్కొన్నారు. సాంప్రదాయ పరిమితులను దాటుకుని రాజకీయాల్లోకి వస్తున్న మహిళలకు ఈ మైలురాయి ఒక ప్రేరణగా నిలుస్తుందన్నారు.

**మిజోరాం మొదటి మహిళా స్పీకర్**


బారిల్ వన్నెహసాంగి మార్చి 7న మిజోరాం మొదటి మహిళా అసెంబ్లీ స్పీకర్‌గా నియమితులయ్యారు. రాష్ట్రంలో మరింత మంది మహిళలు రాజకీయాల్లోకి వచ్చేందుకు మార్గం చూపారు. గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు మహిళలు శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. వీరిలో జోరెమ్ పీపుల్స్ మూవ్‌మెంట్ కి చెందిన వన్నెహసంగి ఒకరు. మిజో నేషనల్ ఫ్రంట్ అభ్యర్థి ఎఫ్. లాల్నున్మావియాపై ఆమె 9,370 ఓట్ల తేడాతో గెలుపొందారు. రాష్ట్రంలోనే అత్యంత పిన్న వయస్కురాలైన ఎమ్మెల్యేగా కూడా 32 ఏళ్ల బారిల్ వన్నెహసాంగి చరిత్ర సృష్టించారు. రాజకీయ రంగంలోకి అడుగు పెట్టకముందు వన్నెహసాంగి ఐజ్వాల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్పొరేటర్‌గా పనిచేశారు. మేఘాలయలోని షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్టర్న్ హిల్ యూనివర్శిటీ నుండి ఆర్ట్స్‌లో మాస్టర్స్ డిగ్రీ చేసిన ఆమె టెలివిజన్ యాంకర్‌గా పనిచేశారు. వన్నెహసాంగికి ఆకట్టుకునే సోషల్ మీడియా ఫాలోయింగ్ ఉంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు 2.5 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు.

## నేపాల్‌లో యూపీఐ సేవలు ప్రారంభం




నేపాల్‌లో భారత్‌కు చెందిన యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలు అందుబాటులోకి వచ్చినట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) తాజాగా ప్రకటించింది. నేపాల్ వ్యాపారుల వద్ద ఇకపై క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి యూపీఐ వినియోగదారులు చెల్లింపులు చేయొచ్చని తెలిపింది. గతేడాది సెప్టెంబరులో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ పేమెంట్స్ (ఎన్ఐపీఎల్), నేపాల్ అతిపెద్ద చెల్లింపు నెట్‌వర్క్ ఫోన్‌పే పేమెంట్ సర్వీస్‌ల మధ్య భాగస్వామ్యం కుదరగా, తాజాగా ఈ సేవలు ప్రారంభమయ్యాయి. మొదటి దశలో యూపీఐ ఆధారిత యాప్‌ల ద్వారా భారత వినియోగదారులు నేపాల్‌లోని వ్యాపార కేంద్రాల వద్ద యూపీఐ చెల్లింపులు చేసుకోవచ్చు. ఫోన్‌పే నెట్‌వర్క్‌పైన ఉన్న వ్యాపారులకు భారత వినియోగదారులు యూపీఐ ద్వారా చెల్లించొచ్చు. ఇరు దేశాల పౌరుల మధ్య లావాదేవీల్లో ఈ సేవలు విప్లవాత్మక మార్పులు తెస్తాయని ఎన్ఐపీఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రితేశ్ శుక్లా పేర్కొన్నారు. తాజా నిర్ణయంతో రెండు దేశాల సంబంధాలు మరింత బలపడతాయని, డిజిటల్ చెల్లింపుల్లో మార్పునకు కట్టుబడి ఉన్నామని అన్నారు. భారత్, నేపాల్ మధ్య ఆర్థిక సంబంధాలు, వాణిజ్య, పర్యాటకం గణనీయంగా మెరుగుపడటానికి యూపీఐ సేవలు ఉపకరిస్తాయని ఫోన్‌పే చీఫ్ ఎగ్జిక్యూటివ్ దివాస్ కుమార్ వెల్లడించారు.

## మహిళా దినోత్సవం వేళ.. పుతిన్ ఆసక్తికర వ్యాఖ్యలు



**మాస్కో:** మహిళా దినోత్సవం సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశంలోని మహిళలపై ప్రశంసల జల్లు కురిపించారు. మాతృత్వపు బహుమతులను వారు అందిస్తున్నారని కీర్తించారు. మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం(మార్చ్ 8)నాడు పుతిన్ దేశంలోని మహిళలను ఉద్దేశించి మాట్లాడారు.
'మహిళలు క్లిష్టతరమైన బాధ్యతలు వేగంగా, సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు మగవారి పట్ల చాలా కేరింగ్‌గా ఉంటారు. ఎన్నో సమస్యలున్నప్పటికీ వారెప్పుడూ అందంగానే వెలిగిపోతుంటారు'అని పుతిన్ వ్యాఖ్యానించారు. ఇటీవలి కాలంలో రష్యాలో బర్త్‌రేటు పెంచే ప్రచారాన్ని పుతిన్ తీవ్రం చేశారు. ముగ్గురు పిల్లలున్న యువ తల్లిదండ్రుల కోసం ఏం చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహిళా దినోత్సవం సందర్భంగా పుతిన్ మరోసారి స్పష్టం చేశారు. గత వారం పార్లమెంట్‌లో మాట్లాడుతూ ముగ్గురు అంతకంటే ఎక్కువ పిల్లలున్న తల్లిదండ్రులు దేశానికి గొప్ప గౌరవం అని పుతిన్ కీర్తించడం గమనార్హం. కాగా, సోవియెట్ కాలం నుంచి రష్యాలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. మార్చి 8 వుమెన్స్ డేను హాలిడేగా ప్రకటించి మహిళలకు భారీగా బహుమతులు అందిస్తారు.

## 'న్యాయానికి మొదటి అడుగు' కులగణన



కేంద్రంలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే హామీలన్నీ నెరవేరుతాయని రాహుల్ గాంధీ అన్నారు. ఈ రోజు (శనివారం) బీహార్ కుల గణనను దేశానికి 'ఎక్స్-రే'గా అభివర్ణించారు. పేదలు ఎవరని మనం ఎప్పుడైనా ఆలోచించామా..? ఎంతమంది పేదలు ఉన్నారు. వారంతా ఏ స్థితిలో ఉన్నారు. వీటన్నింటిని తెలుసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. బీహార్‌లో నిర్వహించిన కుల గణనలో 88 శాతం మంది పేదలు (దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాలు) ఉన్నట్లు తెలిసిందని రాహుల్ గాంధీ వెల్లడించారు. బీహార్ కులగణన రిపోర్ట్ కేవలం చిన్న సంగ్రహావలోకమే అని రాహుల్ గాంధీ అన్నారు. కాబట్టి 'క్యాస్ట్ కౌంటింగ్, ఎకనామిక్ మ్యాపింగ్' అవసరమని, దీని ఆధారంగా 50 శాతం రిజర్వేషన్ పరిమితిని నిర్మూలిస్తామని ఆయన అన్నారు. దీని ద్వారా రిజర్వేషన్లు, హక్కులు వంటి వాటిని ప్రఒక్కరికి కల్పించడానికి వీలుంటుందని అన్నారు. ఈ గణన మిమ్మల్ని కష్టాల చీకట్లోంచి వెలుగు వైపు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుందని, ఇది 'న్యాయానికి మొదటి అడుగు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అంతే కాకుండా సాధారణ కుటుంబ నేపథ్యాల నుంచి వచ్చిన యువత కూడా తమ సొంత వ్యాపారాలను ప్రారంభించేందుకు వీలుగా.. వారిలో వ్యవస్థాపకతను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక కార్పస్‌ను రూపొందిస్తామని హామీ ఇచ్చారు.

## వినాశనాన్ని అనుసరిస్తోంది



ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం 'వికాస్' లేదా అభివృద్ధి నమూనాను అనుసరిస్తుంటే.. బీజేపీ ప్రభుత్వం 'వినాశ్' లేదా విధ్వంసం నమూనాను అనుసరిస్తోందని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఇటీవల ఆప్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్ సమావేశంలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ మాట్లాడుతూ.. ఢిల్లీలోని ఏడు లోక్‌సభ స్థానాలను ఆప్-కాంగ్రెస్ కూటమి గెలుస్తుందని విశ్వసిస్తున్నామని, ప్రజలు కూడా పార్టీ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సంతోషంగా ఉన్నారని వెల్లడించారు. ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన కింద కుటుంబంలోని ప్రతి మహిళకు రూ.1000 అందజేస్తామని కేజ్రీవాల్ తెలియజేసారు. ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన కేసులో ప్రస్తుతం జైలులో ఉన్న మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను గుర్తు చేసుకుంటూ.. వచ్చే ఏడాది ఆయన అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెడతారని ఆశిస్తున్నాను అని అన్నారు. సొసైటీలోని ప్రతి విభాగాన్ని జాగ్రత్తగా గమనించి అద్భుతమైన బడ్జెట్‌ను సమర్పించినందుకు ఆర్థిక మంత్రి 'అతిషి మర్లెనా'ను కేజ్రీవాల్ ప్రశంసించారు. అంతే కాకుండా ఆమ్ ఆద్మీ పార్టీని అంతమొందించాలని బీజేపీ భావిస్తోందని, తనను జైలుకు పంపేందుకు ప్లాన్ సిద్ధం చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

# చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి
# కాబోయే ఏక్‌నాథ్ షిండే...

**ఇప్పటికే బీజేపీతో మాట్లాడుతున్నాడు: బాల్క సుమన్**

**రేవంత్ రెడ్డి బీజేపీతో మాట్లాడుతున్నట్లుగా తెలుస్తోందన్న బాల్క సుమన్**

**పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీజేపీలో చేరుతారని జోస్యం**

**బీజేపీ నేతలకు దొరకని అపాయింటుమెంట్ అంత తొందరగా రేవంత్ రెడ్డికి దొరికిందన్న బాల్క సుమన్**

**బేగంపేట విమానాశ్రయంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు రెండు గంటలు మాట్లాడుకున్నారని ఆరోపణ**



చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి కాబోయే ఏక్‌నాథ్ షిండే, హిమంత బిశ్వ శర్మ అని... ఇతని నిజస్వరూపాన్ని తెలంగాణ ప్రజలు తెలుసుకోవాలని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన బీఆర్ఎస్ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి బీజేపీతో చెట్టాపట్టాల్ వేసుకున్న తీరు రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. ఆయన ఇప్పటికే బీజేపీ అగ్రనాయకత్వంతో మాట్లాడుతున్నట్లుగా తెలుస్తోందని... పార్లమెంట్ ఎన్నికలు అయిపోగానే ఆయన బీజేపీలో చేరుతారనే విషయాలు తెలుస్తున్నాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మొన్న ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా ఆదిలాబాద్‌లో పెద్దన్న అని వ్యాఖ్యానించారు... ఆ సభలో కూడా సొంత పార్టీ నేతల కంటే ఎక్కువగా కలిసిమెలిసి ఉన్న తీరును అందరూ గమనించాలన్నారు. మరోవైపు ఢిల్లీలో అడిగిందే తడవుగా రేవంత్ రెడ్డికి సులభంగా ప్రధాని అపాయింటుమెంట్ దొరికిందన్నారు. సొంత బీజేపీ నేతలకు కూడా అంత సులభంగా దొరకదన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే రేవంత్ రెడ్డి మరో ఏక్‌నాథ్ షిండే అవుతారని జోస్యం చెప్పారు. తెలంగాణవ్యాప్తంగా పలు మున్సిపాలిటీల్లో బీజేపీ, కాంగ్రెస్ దోస్తీ చేశాయన్నారు. రేవంత్ రెడ్డి తన గురువు చంద్రబాబుతో బేగంపేట విమానాశ్రయంలో దాదాపు రెండు గంటల మాట్లాడారని ఆరోపించారు. మొన్న ప్రధాని మోదీతో రేవంత్ మాట్లాడారని, నిన్న చంద్రబాబు-రేవంత్ రెడ్డి మాట్లాడుకున్నారని, ఈ రోజు బీజేపీ నేతలతో చంద్రబాబు భేటీ అయ్యారన్నారు. రేవంత్ రెడ్డిని తప్పకుండా మీ వద్దకు తీసుకు వస్తానని గురువు చంద్రబాబు ప్రధాని మోదీకి మాట ఇచ్చారని ఎద్దేవా చేశారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సమయంలో చంద్రబాబుకు చెందిన టీడీపీ గంపగుత్తగా కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చిందని ఆరోపించారు. అందుకు ప్రతిఫలంగా తుమ్మల నాగేశ్వర రావు వంటి మంత్రులు టీడీపీ కార్యాలయానికి వెళ్లి ధన్యవాదాలు తెలిపారన్నారు. గురువు చంద్రబాబు ఆదేశాల మేరకే 2014లో తాము అధికారంలోకి వచ్చాక తమ ప్రభుత్వాన్ని పడగొట్టాలని రేవంత్ రెడ్డి కుట్రలు చేశారని ఆరోపించారు. అంతకుముందు ఉద్యమం సమయంలో చంద్రబాబు ఆదేశాల మేరకు రైఫిల్ పట్టుకున్నారన్నారు. రేవంత్ రెడ్డికి చంద్రబాబు ఎంత చెబితే అంత అన్నారు. తెలంగాణ ప్రజలకు తాను చేసే విజ్ఞప్తి ఒక్కటేనని... కాంగ్రెస్, టీడీపీ కుట్రలను గుర్తించాలని కోరారు.

**నాడు చంద్రబాబు హయాంలో చూశాం...**

**ఇప్పుడు రేవంత్ రెడ్డి పాలనలో చూస్తున్నాం...**

నాడు చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు పోలీసుల వేధింపులు, కక్ష సాధింపులు, నీటి ఇబ్బందులు, బోర్లలో నీళ్లు ఎండిపోయాయని... మళ్లీ ఇప్పుడు ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డి హయాంలో అలాంటి పరిస్థితులు చూస్తున్నామన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత పాత కాంగ్రెస్ నాయకులను వదిలేసి... తన వారిని తీసుకొని రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమన్నారు. ఇలాంటివి చంద్రబాబుకు తెలిసిన విద్య అన్నారు. 2019లో టీడీపీ ఓడిపోగానే సీఎం రమేశ్, సుజనా చౌదరి వంటి నేతలను బీజేపీలో చేర్పించారని ఆరోపించారు. రేవంత్ రెడ్డితో పాటు ఈ టీమ్ అంతా ఒక్కటే అన్నారు. ఇలాంటి కుట్రల పట్ల తెలంగాణ ప్రజలు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. ఉద్యోగులకు 21 శాతం పీఆర్సీ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ పీఆర్సీతో కూడిన వేతనాలు జూన్ ఒకటో తేదీ నుంచి అమలోకి రానున్నాయి. కాగా, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బస్ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. టీఎస్ఆర్టీసీ సిబ్బంది సంక్షేమం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకోవాలని చూస్తున్నాం. 2017లో ఆనాటి ప్రభుత్వం పీఆర్సీ 16 శాతం ఇచ్చారు. అప్పటి నుంచి మళ్లీ పీఆర్సీ ఇవ్వలేదు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వాలని నిర్ణయించాం. అందులో భాగంగానే ఉద్యోగులకు 21 శాతం పీఆర్సీ ఇవ్వాలని నిర్ణయించాం. కొత్త పీఆర్సీ జూన్ ఒకటో తేదీ నుంచి అమలులోకి వస్తుంది. 2017 నుంచి 21 శాతం పీఆర్సీతో పే స్కేలు అమలు చేస్తాం. 21 శాతం పీఆర్సీ పెంచడంతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై 418.11 కోట్ల అదనపు భారం పడుతుంది. అలాగే, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 48 గంటల్లోనే




మహాలక్ష్మి పథకాన్ని అమలు చేశాం. ఎన్ని ఇబ్బందులు ఉన్నా మహాలక్ష్మి స్కీమ్ విజయవంతంగా నడుస్తోంది అని వ్యాఖ్యలు చేశారు.

# అభివృద్ధిలో రాజీపడబోం

-మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌కు మెట్రో తెచ్చింది కాంగ్రెస్. %హదీ% నగర్ నుంచి హయత్ నగర్ కు మెట్రో విస్తరిస్తాం. నాగోల్ టూ %హదీ% నగర్ అక్కడి నుంచి చాంద్రాయన్ గుట్ట వరకు అక్కడ నుంచి ఎయిర్ పోర్ట్‌కు మెట్రో విస్తరిస్తాం. 354 కిలో మీటర్ల మేర - (రీజినల్ రింగ్ రోడ్డు) రాబోతుంది. మెగా మాస్టర్ ప్లాన్ 2050 తెచ్చి తెలంగాణ ను అభివృద్ధి చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు తాగునీరు తెచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని చెప్పారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్, ఓఆర్ఆర్ తదితర పనులన్నీ కాంగ్రెస్ హయాంలోనే పూర్తయ్యాయని పేర్కొన్నారు.

**రేవంత్‌ని వ్యక్తిగతంగా కలుస్తా..**

నియోజకవర్గ అభివృద్ధి కోసం త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా కలుస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



అన్నారు. రేవంత్‌ని మల్కాజ్‌గిరి ఎంపీగా ఎల్బీనగర్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని.. ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి సహకరించాలని ఆయన కోరారు.

**ఎల్బీ నగర్ వస్తే నా గుండె వేగం పెరుగుతుంది**

ఎల్బీ నగర్‌కు వస్తే తన గుండె వేగం పెరుగుతుందని... తన స్నేహితులు, బంధువులు, జిల్లా ప్రజలు ఎక్కువగా ఈ ప్రాంతంలోనే ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఎస్ఆర్డీపీలో భాగంగా సాగర్ రోడ్డు కూడలిలో నిర్మించిన బైరామల్‌గూడ ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2019 ఎంపీ ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు తనకు 30వేల మెజార్టీ ఇచ్చారన్నారు. నగర ప్రజల అవసరాలు తీర్చేలా మెట్రో రైలును కూడా విస్తరిస్తామన్నారు. శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో సేవలు అందిస్తామన్నారు. ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో రైలును పొడిగిస్తామని తెలిపారు. రాజేంద్రనగర్‌లో హైకోర్టు నిర్మిస్తామని, అక్కడి వరకు మెట్రో రైలు పొడిగింపు ఉంటుందన్నారు. రూ.50వేల కోట్లతో మూసీనదిని ఆధునికీకరిస్తామన్నారు. హైదరాబాద్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు.

# నాలాల పూడికతీత.. పూర్తయ్యేదెప్పటికి?

**హైదరాబాద్:** గ్రేటర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రతియేటా నాలాల్లో పూడికతీత పూర్తి కాకపోవడం..దీనివల్ల వర్షాకాలం లో భారీ వరదల సమయాల్లో కాలనీలు, బస్తీలు నీట మునగడం పరిపాటిగా మారింది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకయినా ఈ పరిస్థితి మారుతుందేమో అనుకుంటే..అలాంటి అవకాశాలు కనిపించడం లేదు. నాలాల్లో పూడికతీత పనులు ఇప్పటికే సగం పూర్తి కావాల్సి ఉండగా, ఇంకా చాలా ప్రాంతాల్లో పనులు ప్రారంభమే కాలేదు. కొన్ని ప్రాంతాల్లో ఇంకా టెండర్ల ప్రక్రియ సైతం పూర్తికాలేదు. వరదల వల్ల ముంపునకు గురయ్యే ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన నదీం కాలనీ వంటి ప్రాంతాల్లోనూ ఇంకా టెండర్ల ప్రక్రియ పూర్తి కాలేదు. వర్షాకాలం ప్రారంభమయ్యేలోపునే నాలాల్లో పూడికతీత పనులు పూర్తిచేయాలనేది లక్ష్యం. అందుకుగాను వర్షాకాలం ముగియగానే టెండర్లు పిలిచి జనవరి నుంచి పనులు మొదలు పెడితే వేసవిలోగా పూర్తిచేయాలనేది లక్ష్యం. కానీ చాలా ప్రాంతాల్లో టెండర్లు గత నెలాఖరు వరకు కూడా పూర్తి కాలేదు. పూర్తి కావాల్సిన ప్రాంతాలు ఇంకా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి కూడా వర్షాకాలంలోగా, వేసవిలోనే పూడికతీత పనులు పూర్తయ్యే అవకాశాలు కనపడటం లేదు. జనవరిలో పనులు ప్రారంభిస్తేనే పనులు మొత్తం పూర్తయ్యేందుకు నాలుగైదు నెలలు అవసరమవుతుంది. కానీ ఇటీవలి వరకు టెండర్లే పూర్తికాకపోవడంతో పనులు మొదలు కావడానికే సమయం పట్టనుంది. వేసవి లోపు అవి పూర్తయ్యే అవకాశాలు మృగ్యమే.

**రూ.56.38 కోట్లతో పనులు**

గత సంవత్సరం 63 పనులు చేసేందుకు రూ.53.60 కోట్ల మేర పనులు చేపట్టినా ఎన్ని పూర్తయ్యాయో తెలియదు. ఈ సంవత్సరం ఏకంగా 201 పనులు చేసేందుకు రూ.56.38 కోట్లు ఖర్చు కానున్నట్లు అంచనా. వీటిల్లో ఎన్నింటికి టెండర్లు పూర్తయ్యాయో, ఎన్నింటికి అసలు టెండర్లు రాలేదో తెలియదు.

**ముందుకు రాని కాంట్రాక్టర్లు..**

జీహెచ్ఎంసీలో నిధుల లేమితో పనులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యమవుతోంది. దీంతో కాంట్రాక్టర్లు ముందుకురావడం లేదు. నాలాల్లో పూడికతీత పనులు చేసే కాంట్రాక్టర్లు కొందరే ఉన్నారు. సకాలంలో బిల్లులు అందడం లేవని కాంట్రాక్టర్లు వెనకడుగు వేయడం టెండర్లు పూర్తికాకపోవడానికి ప్రధాన కారణం. గతంలో పూడికతీ పనుల్లో జరిగిన అక్రమాలతో పోలీసు కేసులు నమోదు కావడం వల్ల కూడా ఈ పనులంటే వెనుకాడుతున్నారు. గత సంవత్సరం సైతం పూడికను డంపింగ్ యార్డు వరకు తరలించనందున బిల్లులు నిలిపివేసిన ఘటనలున్నాయి. ఇలా వివిధ కారణాలతో ఈ పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. వారిని ఒప్పించేందుకు అధికారులు తిప్పలు పడాల్సి వస్తోంది. టెండర్లు పూర్తయినా పనులు ఎప్పటికి పూర్తవుతాయో తెలియని పరిస్థితి ఉంది.

## హైకమాండ్ నుంచి కిషన్‌రెడ్డికి పిలుపు

-మొదటి పేజి తరువాయి



జాయినింగ్ అనేది నిరంతర ప్రక్రియ.. చాలా మంది చేరుతున్నారన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఢిల్లీ వెళ్తున్నానని.. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిసి, రాజకీయ అంశాలు, అభ్యర్థులపై చర్చిస్తామని తెలిపారు.

## వారికి మాత్రమే ఇస్తాం...



-మొదటి పేజి తరువాయి

పెరిగినా తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఏప్రిల్, మే నెలల్లో 16వేల మెగావాట్ల విద్యుత్ సరఫరాకు కూడా సిద్ధమన్నారు. త్వరలో విద్యుత్ పాలసీని తీసుకు వస్తామని తెలిపారు. విద్యుత్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. సోలార్ విద్యుత్‌ను ఎలా వినియోగించుకోవాలనే దానిపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. గృహలక్ష్మి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 40,33,702 జీరో బిల్లులు ఇచ్చామన్నారు.

## తెలంగాణలో స్కిల్ కేంద్రాల ఏర్పాటు



తెలంగాణలో స్కిల్ కేంద్రాల ఏర్పాటుపై టాటా టెక్నాలజీస్‌తో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు సంబంధించి ఎంవోయూపై టాటా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులు సంతకాలు చేశారు. సచివాలయంలో శనివారం టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని 65 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల (స్కిల్లింగ్ సెంటర్లు) ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో టాటా టెక్నాలజీస్ ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయనుంది. ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ కొత్త ప్రాజెక్టును చేపడుతోంది. 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులను నిర్వహించనుంది. అలాగే నైపుణ్యాలు పెంచేలా బ్రిడ్జి కోర్సులు నిర్వహించనుంది. 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఈ ప్రాజెక్టు అమలు కానుంది.

## ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలి



-మొదటి పేజి తరువాయి

డిమాండ్‌ను మా నిరసన కార్యక్రమం, వినతి పత్రాల రూపంలో మీ ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. ప్రజల ఆకాంక్షల మేరకు డిమాండ్ మేరకు ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలని ఈ మేరకు మార్గదర్శకాలు విడుదల చేయాలి" అని లేఖలో కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం రాదని రేవంత్ రెడ్డి చెప్పకనే చెప్పారు

ప్రధాని మోదీని బడే భాయ్ అంటూ రేవంత్ ఆశీర్వాదం కోరాడని గుర్తు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే

కాంగ్రెస్ పాలన అంటేనే దగా అన్నట్లుగా ఉందని విమర్శ

కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కే అవకాశాలు కూడా లేవని వ్యాఖ్య



ప్రధాని మోదీని బడే భాయ్ అని, ఎప్పుడూ ఆయన ఆశీర్వాదం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని, తద్వారా ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం రాదని చెప్పకనే చెప్పారని బీఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శనివారం ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడుతూ... కేసీఆర్ పాలనలో ఏ రోజూ కరెంట్ పోలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కోతలు మొదలయ్యాయని విమర్శించారు. ఈ మాత్రం కరెంట్ కూడా పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందువల్లే వస్తోందన్నారు. దేశవ్యాప్తంగా రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని... ఢిల్లీలో కాంగ్రెస్ వచ్చేది లేదు...

## సంపాదకీయం

# ఓటరు చైతన్యమైతేనే

పాత తరం నాయకులు ఉన్నతమైన భావాలతో, సైద్ధాంతిక నిబద్ధతతో రాజకీయాల్లో కొనసాగారు. ఇప్పుడు ఆ పరిస్థితులు మచ్చుకైనా కనిపించడం లేదు. గతంలో పార్టీ ఫిరాయించే వారిని సమాజం చులకనగా చూసేది.కానీ ఇప్పుడు అవేమీ పట్టించుకోవడం లేదు. వారంలోపు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాబోతోందని వార్తలు వస్తున్న నేపథ్యంలో, రాజకీయం వాతావరణం వేడెక్కి జెండాలు, కండువాలు మారుస్తూ గోడలు దూకేస్తున్నారు. ఫిరాయించేవారికి, చేర్చుకునేవారికి ఇద్దరికీ విలువలు లేకుండా పోయాయి. గతంలో ఒకరిపై ఒకరు తీవ్రమైన విమర్శలు, ప్రతివిమర్శలు, ఆరోపణలు చేసుకున్నప్పటికీ తమ పార్టీలో చేరగానే వారు పునీతులు అవుతున్నారు. వారిని పరమ పవిత్రంగా చూస్తున్నారు. ఎన్నికలు సమీపించే కొద్ది రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. గాలి ఎటు వీస్తే అటు నాయకులు దూకుతున్నారు. రాజకీయాలు గాలివాటంగా మారిన నేపథ్యంలో సిద్ధాంతాలకు, విలువలకు స్థానం లేకుండా పోయింది. ఏదో ఒక పార్టీ తరపున టికెట్ దక్కించుకుని పోటీ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారు. ప్రస్తుతం అవకాశవాదాన్నే అస్త్రంగా చేసుకుని అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అన్ని పార్టీలు ఫిరాయింపులను యథేచ్ఛగా, నిస్సిగ్గుగా ప్రోత్సహిస్తూనే ఉన్నాయి. ఇందుకు ఎవరూ అతీతులు కాదు. ఎంతో కష్టపడి, మరెంతో ఇష్టంతో గెలిపించిన తమ నాయకులు పార్టీలు ఫిరాయిస్తుంటే ప్రజలు కళ్లప్పగించి చూస్తున్నారు. అధికారమే ధ్యేయంగా ఫిరాయింపులను ప్రోత్సహించడంతో రాజకీయ స్వరూప, స్వభావాలే మారిపోతున్నాయి. వీటిని ప్రోత్సహించడంలో జాతీయ పార్టీలే ముందు వరుసలో ఉన్నాయి. ఇందులో బీజేపీ బాగా ఆరితేరింది. అభ్యర్థుల అవసరాలు, బలహీనతలే ఫిరాయింపులకు మూలం. ఎన్నికల బరిలో ప్రతిభకు, సమర్థతకు స్థానం లేకుండా పోయింది. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే సామాన్యులు, స్వతంత్ర అభ్యర్థుల ఉత్సాహాన్ని ప్రస్తుత పరిస్థితులు నీరుగారుస్తున్నాయి. మన రాజ్యాంగంలో రాజకీయ అసమానతలు లేవు కానీ.. కులం, డబ్బే కొలమానాలై ప్రజాస్వామ్యాన్ని వెక్కిరిస్తున్నాయి. ఎన్నికలు చాలా ఖరీదైపోయాయి. పోటీ చేసే ఔత్సాహికులు ఆర్థిక అంశాల్లో వెనకడుగు వేస్తున్నారు. తగినంత ఆర్థిక స్తోమత లేకపోతే ఏ పార్టీ తరపున కనీసం టికెట్ కూడా వచ్చే పరిస్థితి లేదు. సగటున ఒక్కో నియోజకవర్గానికి రూ.50 కోట్ల పైమాటే. రిజర్వ్ నియోజకవర్గాలకు ఇందుకు మినహాయింపేమీ లేదు. పార్లమెంట్ అభ్యర్థుల సంగతి సరేసరి. కనీసం రూ.150 కోట్లు పైమాటే. కొంతమంది అభ్యర్థులు టికెట్ తెచ్చుకునేందుకు అన్ని కోట్లు ఖర్చుపెడతాం, ఇన్ని కోట్లు ఖర్చు పెడతామంటూ పార్టీలను నమ్మించి తీరా చేతులెత్తేస్తున్నారు. దీంతో పార్టీలు కూడా అప్రమత్తమై ఏకంగా వారితో డిపాజిట్లు చేయిస్తున్నారు. సంక్షేమ పథకాలు ఓటర్లు తమ హక్కుగా భావిస్తున్నారు. ఎవరు గెలిచినా సంక్షేమ పథకాలకు ఢోకా ఉండదనే ధీమాలో ఓటర్లు ఉన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా పథకాల పేర్లు మారతాయే తప్ప వాటిని కొనసాగిస్తారని భావిస్తున్నారు. అన్ని రాజకీయ పక్షాలు కూడా అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం ఉచిత పథకాల పైనే మొగ్గు చూపుతున్నాయి. అభివృద్ధిని, సంక్షేమాన్ని సమదృష్టితో చూసే ముఖ్యమంత్రి ఎన్నికైతే బాగుంటుందని చైతన్యవంతమైన ఓటరు ఆలోచిస్తున్నారు. అందుకు భిన్నంగా ఓటరు బలహీనతలపై మాత్రమే రాజకీయ పక్షాలు దృష్టి పెడుతున్నాయి. రాష్ట్ర ప్రయోజనాలను అటు పార్టీలు, ఇటు ప్రజలు పట్టించుకోవడం ఎప్పుడో మానేశారు. ఎన్నికల ప్రచారం, ఓటరు స్లిప్పుల పంపిణీ, పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్ల వరకు రోజువారీ కూలీలతోనే నడిపిస్తున్నారు. కార్పొరేట్ ఎన్నికల సంస్కృతిలో భాగంగా ఓటర్లకు అలవాటు చేసినట్లే ఆయా పార్టీల కార్యకర్తలకు కూడా అన్ని అవలక్షణాలను అలవాటు చేశారు. గతంలో ఆయా పార్టీ కార్యకర్తలే అన్ని బాధ్యతలు చూసుకుంటూ తమ తమ పార్టీ అభ్యర్థుల విజయానికి చిత్తశుద్ధితో పని చేసేవారు. అలా పనిచేసేవారు క్రమేణా అన్ని పార్టీల్లో కూడా దూరం అవుతున్నారు. ప్రతి పనికి విలువ కట్టి కొనుక్కుంటున్నారు. పని సంస్కృతికి, శ్రమకు గుర్తింపు లేకుండా పోయింది. దీంతో నాయకులు, కార్యకర్తలు అభద్రతాభావానికి లోనవుతున్నారు. ప్రజల ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా డబ్బు, కులమే ప్రామాణికంగా అభ్యర్థులను ఎంపిక చేసి వారి నెత్తిన రుద్దుతున్నారు. ఎన్నికల వ్యాపారంలోకి పారిశ్రామికవేత్తలు ప్రవేశించి కోట్లు పెట్టుబడులుగా పెట్టి, అధికారాన్ని హస్తగతం చేసుకుని లాభాలు ఆర్జిస్తున్నారు. దీంతో రాజకీయాలు ఫక్తు వ్యాపారంగా మారిపోయాయి. గతంలో ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాల గురించి ఆలోచించేవారు. కానీ ఇప్పుడు ఓడిన, గెలిచిన పార్టీలు రెండూ నిత్యం ఎన్నికల కోణంలోనే పనిచేస్తున్నాయి. ఎంతసేపు ఓటర్లను ఎలా ప్రలోభపెట్టాలి, వారి బలహీనతలను ఎలా సొమ్ము చేసుకోవాలని ఆలోచిస్తున్నాయి. ఎన్నికలు ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే పండుగలాగా ఓటర్లు చూస్తున్నారు. ఆ సమయంలో అందే తాత్కాలిక తాయిలాల కోసం ఎదురుచూస్తున్నారే తప్ప.. తమ భవిష్యత్ ను మార్చే ఎన్నికలుగా వాటిని చూడటం లేదు. దీంతో ఓటు అమ్మకపు వస్తువుగా మారిపోయింది. దీనికితోడు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించుకునే పరిస్థితులు లేవు. అధికార, ధన బలం ఉన్నవారే ఎన్నికలను శాసిస్తున్నారు. స్వయంప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘాన్ని రాజ్యాంగం మనకు అందించింది. కానీ క్రమేణా అది తన స్వయంప్రతిపత్తిని కోల్పోయింది. గతంలో ఎన్నికల సమయంలో బూతుల్లో ఓట్ల రిగ్గింగులు జరిగేవి. ఇప్పుడు ఏకంగా ఓటర్ల లిస్టులనే రిగ్గింగ్ చేస్తున్నారు. కులం, మతం, ప్రాంతం, డబ్బు అన్నింటిని ప్రయోగించడంతో ఎన్నికల వాతావరణం పూర్తిగా కలుషితమై పోయింది. ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయ రంగంలో ప్రవేశం చేసేవారి సంఖ్య బాగా తగ్గిపోయింది. దీంతో స్వచ్ఛందంగా పనిచేసే నాయకులు, కార్యకర్తలు దాదాపు అన్ని రాజకీయ పార్టీల్లో కనుమరుగై పోయారు. ఉన్నతమైన భావాలు, పారదర్శకత, జవాబుదారీతనంతో ఉండే నాయకత్వం రావాలి. తద్వారా రాజకీయాలు కార్పొరేట్ కబంధ హస్తాల్లో నుంచి బయటపడతాయి. బీటలు వారిన ప్రజాస్వామ్య సౌధం కుప్పకూలకుండా మరమ్మతులు చేసి ప్రజలే పునర్ నిర్మించాలి. ప్రతి ఎన్నికల్లో ప్రజాస్వామ్యం, ప్రజలే గెలవాలి. అందుకు ఓటర్లు విజ్ఞతను ప్రదర్శించాలి. ఓటరు చైతన్యవంతమైతే ఫిరాయింపులకు అడ్డుకట్టి పడి మంచి అభ్యర్థులను ఎన్నుకునే అవకాశం ఉంటుంది. ఎన్నికలు కూడా సజావుగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరుగుతాయి. మార్పు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# స్వదేశీ 'గగనయాన్'కు సాహస భారత అంతరిక్ష వీరులు





గత ఏడాది విజయవంతంగా ప్రయోగించిన 'చంద్రయాన్-3' ప్రయోగం తర్వాత రెట్టించిన ఉత్సాహంతో ఇస్రో చేపట్టిన మానవ సహిత భారత స్వదేశీ 'గగన్‌యాన్ మిషన్'ను రానున్న మాసాల్లో ప్రయోగించనున్నారనే శుభవార్త మనల్ని గర్వపడేలా చేస్తున్నది. ఇటీవల ఇస్రో చైర్మన్ సోమనాథ్ 2024 ఏడాదిని 'ఇయర్ ఫర్ గగన్‌యాన్'గా నామకరణం చేయడం మనకు గుర్తుంది. 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలను మూట గట్టుకొని భారత్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వదేశీ అంతరిక్ష యాత్రకు సిద్ధం అవుతున్న నలుగురు భారతీయ వైమానిక దళానికి చెందిన వీర వ్యోమగాములు రోదసి యాత్రలో సఫలం కావాలని ముందస్తు శుభాకాంక్షలు తెలియజేయడం ప్రతి భారతీయుడి కనీస తక్షణ కర్తవ్యం అవుతుంది.

భారత్ అంతరిక్ష సంస్థ చేపట్టిన తొలి మానవసహిత 'గగన్‌యాన్' రోదసి యాత్రకు ఎంపికైన బృందాన్ని సగర్వంగా దేశ ప్రజలకు పరిచయం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారిని ప్రశంసిస్తూ, 'ఆస్ట్రనాట్ వింగ్స్'ను అలంరింపజేసి మాట్లాడుతూ 'అమృత తరానికి' వీరు నాలుగు శక్తులుగా రూపాంతరం చెంది భరతమాత సగర్వ ప్రతినిధులుగా నిలుస్తున్నారని ప్రకటించడం సముచితంగా ఉన్నది. వ్యోమగాములుగా ఎంపికైన నలుగురిలో ముగ్గురు మాత్రమే అంతిమంగా అంతరిక్ష యాత్ర చేయనున్నారు. తొలిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన మానవసహిత 'గగన్‌యాన్' రోదసి ప్రయాణం పూర్తి చేయడం ద్వారా అంతరిక్ష యాత్రల సామర్థ్యం కలిగిన యూఎస్, రష్యా, చైనా దేశాల సరసన త్వరలో భారత్ కూడా చేరనుందనే వార్త మన ఆనందోత్సాహాలకు కారణం అవుతున్నది. 03 ఏప్రిల్ 1984న భారత తొలి వ్యోమగామి రాకేష్ శర్మ రష్యా రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి 7 రోజుల, 21 గంటల 40 నిమిషాల పాటు అంతరిక్షయానం చేసి తిరిగి క్షేమంగా తిరిగి రావడం మనకు ఇంకా గుర్తుంది. అంతరిక్షయానానికి ఎంపికైన 39 - 48 ఏండ్ల వయస్సు ఉన్న నలుగురు వ్యోమగాములకు 2,000 - 3,000 గంటల పాటు గగనయానం చేసిన విశేష అనుభవం కూడా ఉండడం విశేషం. తొలి స్వదేశీ రోదసి యాత్రకు ఎంపికైన వ్యోమగాముల్లో కేరళకు చెందిన 48 ఏండ్ల గ్రూపు కెప్టెన్ ప్రశాంత్ నయ్యార్, చెన్నైకి చెందిన 42 ఏండ్ల గ్రూప్ కెప్టెన్ అజిత్ క్రిష్ణన్, యూపీకి చెందిన 42 ఏండ్ల గ్రూప్ కెప్టెన్ అంగద్? ప్రతాప్, లక్నోకు చెందిన 39 ఏండ్ల వింగ్ కమాండర్ శుభాంషు శుక్లా అనబడే అత్యున్నత వృత్తి అనుభవం కలిగిన వ్యోమగాములను ఎంపిక చేసి ఒక ఏడాదికి పైగా కఠోర శిక్షణను రష్యాలో, భారత అంతరిక్ష కేంద్రాల్లో అందిస్తున్నారు. రోదసి యాత్రకు ఎంపికైన వ్యోమగాములు అందరూ సూ-30, ఎంకెఐ, మిగ్-21, మిగ్-29, డోనియర్, హాక్, అన్-32 లాంటి పలు రకాలైన వ్యోమ నౌకలను సమర్థవంతంగా ఆకాశమార్గాన నడిపిన అనుభవం మెండుగా ఉండడంతో వారి ఎంపిక సులభం అయినట్లు తెలుస్తున్నది. ఇస్రో చేపట్టిన స్వదేశీ 'గగన్‌యాన్ మిషన్' ద్వారా ముగ్గురు వ్యోమగాములతో కూడిన మానవ సహిత వ్యోమనౌకలో భూమికి దగ్గరగా 400 కిమీ కక్ష్యలో 3 రోజుల పాటు ప్రయాణించిన అనంతరం భారత సముద్ర జలాల్లో దిగనుంది. మానవ రహిత గగన్‌యాన్-1 తొలి అంతరిక్ష యాత్ర 2024 చివరలో ప్రయోగించడానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఈ రోదసి ప్రయోగం తర్వాత 2025లో మానవ సహిత గగన్‌యాన్-2 యాత్రను చేపట్టి ఎంపికైన నలుగురు వ్యోమగాముల్లో అంతిమంగా ముగ్గురిని పంపించనున్నారు. గగన్‌యాన్ యాత్రకు సంబంధించిన తొలి ప్రయోగాలు 2006లో ప్రారంభమై 10,000 కోట్ల బడ్జెట్ కేటాయించినప్పటికీ సమయానుకూలంగా విడుదల కాకపోవడంతో కొంత ఆలస్యమై 2018 నుంచి ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగి 2024లో ముగిసే విధంగా ప్రణాళికలు వేశారు. మానవ సహిత గగన్‌యాన్ వ్యోమ నౌకను 2024 - 25 మధ్య కాలంలోప్రయోగిం చడానికి సిద్ధం అవుతున్నారు. మానవ సహిత భారత గగన్‌యాన్ మిషన్ ద్వారా సౌరకుటుంబ రహస్యాల గుట్టు విప్పడం, స్వదేశీ రోదసి టెక్నాలజీ రూపొందించడానికి బాటలు పడడం, భవిష్యత్తులో మానవ సహిత అంతరిక్ష యాత్రలు చేసే దేశాలతో జట్టుకట్టి మరికొన్ని అవసర ఆధునిక అంతరిక్ష పరిశోధనలు చేయడం, దేశాభివృద్ధికి ఊతం ఇవ్వగల అంతరిక్ష/పారిశ్రామిక పరిశోధనలు చేయడం, అంతరిక్ష రంగంలో ఉద్యోగ కల్పన ద్వారా మానవ వనరుల అభివృద్ధి, భారత యువత దృష్టిని అంతరిక్ష రంగం వైపుకు ఆకర్షించడం, అంతరిక్ష రంగంలో సృజన/విలక్షణ ప్రయోగాలకు ద్వారాలు తెరవడం, ప్రపంచ శాంతి/భద్రతకు చేయూతనివ్వడం, ప్రపంచ దేశాల్లో భారత అంతరిక్ష రంగ శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని రుజువు చేయడం, మానవ జీవనం సులభతరం చేయడం, మానవ సహిత రోదసి యాత్ర చేసిన ప్రపంచ దేశాల జాబితాలో చోటు దక్కించుకోవడం లాంటి ప్రయోజనాలను పొందడం జరుగుతుంది.

నాలుగు దశాబ్దాల ఇస్రో సుదీర్ఘ ప్రయాణంలో మనదైన స్వదేశీ రాకెట్, మనదైన కౌంట్‌డౌన్, మనదైన శుభ సందర్భం లో మానవ సహిత భారత వ్యోమనౌక అంతరిక్షయానం చేయడానికి ఉవ్విళ్లూరడం ఆనందదాయకం. 1,800 కోట్ల నిధులతో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన శ్రీహరికోట 'పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ, మహేంద్రగిరి ఇస్రో కేంద్రంలో 'సెమీ-క్రయోజెనిక్ ఇంటిగ్రేటెడ్ ఇంజన్ అండ్ స్టేజ్ టెస్ట్ ఫెసిలిటీ', తికివనంతపురం విఎస్ఎస్‌సి కేంద్రంలో 'ట్రైసోనిక్ విండ్‌టనెల్' ప్రాజెక్టులతో మానవ సహిత భారత రోదసి యాత్రలు కొత్తపుంతలు తొక్కనున్నాయి. యువతలో శాస్త్రీయ జిజ్ఞాసను పెంచుతూ, 21వ శతాబ్దంలో బలమైన అంతరిక్ష అంతర్జాతీయ శక్తిగా ఎదుగుతూ, 2035 నాటికి రోదసిలో అంతరిక్ష కేంద్రం సిద్ధం చేసే దిశగా భారత అంతరిక్ష రంగం సఫలం కావాలని విశ్వసిద్దాం, మానవ సహిత గగన్‌యాన్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుందాం.

# భారత గణిత శాస్త్ర పితామహుడు



గణితశాస్త్రాన్ని, ప్రాచీన కాలం నుండి ఎంతోమంది భారతీయులు అభివృద్ధి పరుస్తూ వచ్చారు. ప్రాచీన కాలంలో ... క్రీ.పూ. 4లో పాణిని నుండి మొదలుకొని పింగళుడు, వరాహమిహిరుడు, ఆర్యభట్టు, యతి వృషభుడు, బ్రహ్మగుప్తుడు, మొదటి భాస్కరుడు, శ్రీధరుడు, మహావీరుడు, పావు లూరి మల్లన, ఆచార్య హేమచంద్రుడు, భాస్కరాచార్యుడు, వరకు అలాగే మధ్య యుగంలో ...నారాయణ పండితు డు, మాధవుడు, పరమే శ్వరుడు, నీలకంఠ సోమయాజి, మహేంద్ర సూరి, శంకర వారియార్, రఘునాథ శిరోమణి, జ్యేష్ట దేవుడు, అచ్యుత పీషరటి, మునీశ్వరుడు, కమలా కరుడు, జగన్నాథ సామ్రాట్ తదితరులు ఆధునిక యుగం సంబంధిత 1800లలో...రామచంద్ర లాల్, శ్రీనివాస రామానుజన్, ఎ.ఎ. కృష్ణస్వామి అయ్యంగార్, గణేష్ ప్రసాద్, తదితరులు గణిత శాస్త్ర అభివృద్ధికి విశేష కృషి చేసి తర్వాతి శాస్త్రవేత్తలకు మార్గదర్శ కులు అయినారు. అలా గణిత శాస్త్ర వివిధ అంశాలపై పరిశోధనలు చేసి భారత దేశ గణిత శాస్త్ర పరిశోధనా పితా మహునిగా పేరెన్నిక గన్నాడు గణేష్ ప్రసాద్.

గణేష్ ప్రసాద్ (1876–1935) భారతీయ గణిత శాస్త్రవేత్త. ఆయన పొటెన్షియల్ సిద్ధాంతం, వాస్తవ చరరాశుల ప్రమేయాలు, ఫోరియర్ శ్రేణులు, ఉపరితల సిద్ధాంతం అనే గణిత విభాగాలలో ప్రత్యేకత పరిశోధనలు చేసిన మేధావి. ఆయన కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయం, గొట్టిజెన్ విశ్వ విద్యాలయం లలో శిక్షణ పొందా డు. భారత దేశానికి తిరిగి వచ్చి దేశంలో గణిత పరిశోధనల సంస్కృతిని అభివృద్ధి చేసాడు. భారత దేశంలోని గణిత శాస్త్రజ్ఞులు గణేష్ ప్రసాద్ ను "భారత దేశ గణిత శాస్త్ర పరిశోధనా పితా మహుడు"గా కొనియాడారు. ఆయన భారత దేశంలోని గ్రామీణ ప్రాంతాలలోని ప్రాథమిక విద్య అభివృద్ధి పట్ల ప్రత్యేక ఆసక్తి కనవరచి అందుకు కృషి సల్పాడు.

గణేష్ ప్రసాద్ 1876 నవంబరు 15 న ఉత్తర ప్రదేశ్ లోని బాలియాలో శ్రీవాస్తవ కాయస్థ కుటుంబం లో జన్మించాడు. అక్కడే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తన ప్రారంభ విద్యను అభ్యసించాడు.1891లో మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాడు. అలహాబాద్‌లోని ముయిర్ సెంట్రల్ కాలేజీలో చదువు కున్నాడు, 1895లో గణితంలో ఫస్ట్ క్లాస్ ఆనర్‌లతో బీ ఏ డిగ్రీ పూర్తి చేశాడు. అలహాబాద్, కలకత్తా యూని వర్శిటీలలో డీ ఎస్సీ, ఎం ఏ డిగ్రీ తీసుకుని, తర్వాత అలహా బాద్ నందలి కాయస్థ పాఠశాలలో విద్యా బోధనకు శ్రీకారం చుట్టా డు. అలహాబాదు లోని "మూయిర్ సెంట్రల్ కాలేజీ"లో కూడా విద్యా భోధన గావించాడు. తర్వాత ఉన్నత విద్య, పరిశోధనల కోసం కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయానికి వెళ్లాడు. కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయం లో ఆయనకు ఇ.డబ్ల్యూ.హాబ్‌సన్, ఆండ్రూ ఫోర్సైత్ వంటి గొప్ప గణిత శాస్త్రవేత్తలలో కలసి పనిచేసే అవ కాశం లభించింది. తర్వాత గొటిజెన్ ప్రాంతానికి వెళ్ళి ప్రముఖ శాస్త్ర వేత్తలైన ఆర్నాల్డ్ సోమర్ ఫీల్డ్, డెవిడ్ హిల్బర్ట్, జార్జి కాంటర్ వంటి వారితో కలసి పని చేసే అవకాశం కలిగింది. గొటిజన్ లో ప్రసాద్ "ఆన్ ద కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ మేటర్ అండ్ ద అనలైటిక్ థీరీస్ ఆఫ్ హీట్" పై పరిశోధనా పత్రాన్ని ప్రచురించాడు. ఐదు సంవత్సరాలు విదేశాలలో గడిపిన అనంతరం , ప్రసాద్ 1904లో భారత దేశానికి తిరిగి రాగానే అలహాబాద్ లోని ముయిర్ సెంట్రల్ కాలేజీలో గణితశాస్త్ర అదనపు ప్రొఫెసర్‌గా నియమితు డయ్యాడు.

అప్పటి బనారస్‌లోని క్వీన్స్ కాలేజీలో గణిత శాస్త్ర విభాగాధిపతి సుధార్కర్ ద్వివేది పదవీ విరమణ చేయడంతో డాక్టర్ ప్రసాద్ అక్కడికి పంప బడ్డాడు. అక్కడ గణితశాస్త్ర అధ్యాపకుడు ఆయన ఒక్కడే కావడంతో నాలుగు డిగ్రీ తరగతులకు ఆయనే బోధించాల్సి వచ్చింది. 1917లో బనారస్ హిందూ విశ్వ విద్యాలయంలో గణితశాస్త్ర ప్రొఫెసర్‌గా బీ సెంట్రల్ హిందూ కళాశాల, బనారస్ గౌరవ ప్రిన్సిపాల్‌గా పనిచేశాడు. అక్కడ గణిత శాస్త్ర బోధనను సమూలంగా పునర్వ్యవస్థీకరించాడు. 1923లో కలకత్తాకు ఆహ్వానించ బడి, గణితశాస్త్ర ప్రొఫెసర్ గా. విధులు నిర్వర్తించాడు. 1935 మార్చి 9న ఆయన మరణించే వరకు ఈ పదవిలో కొనసాగాడు. 1924 లో గణేష్ ప్రసాద్ కలకత్తా గణిత సంఘానికి అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డాడు. ఇండియన్ అసోషి యేషన్ ఫర్ అడ్వాన్స్ మెంట్ ఆఫ్ సైన్స్ కు ఉపాధ్యక్షు లుగా ఎన్నికైనాడు. ఆయన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్, ఇండియా (ప్రస్తుతం ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ) వ్యవస్థాపక సభ్యుడు. ఆగ్రా యూనివర్సిటీ స్థాపకుల్లో ఆయన కూడా ఒకరు. ఆయన 11 పుస్తకాలను రచించారు. గణిత శాస్త్రంలో 50 పరిశోధనా పత్రాలను వ్రాసాడు. వివిధ విషయాలపై పనిచేశాడు. ఇందులో థియరీ ఆఫ్ పొటెన్షియల్స్, థియరీ ఆఫ్ ఫంక్షన్స్ ఆఫ్ ఎ రియల్ వేరియబుల్, ఫోరియర్ సిరీస్, థియరీ ఆఫ్ సర్ఫేస్ మొదలైనవి ఉన్నాయి. ఆయన విద్యార్థులలో దివంగత డాక్టర్ ఎ ఎన్ సింగ్, డాక్టర్ గోరఖ్ ప్రసాద్, డాక్టర్ ఆర్ ఎస్ వర్మ, డాక్టర్ బి ఎన్ ప్రసాద్, డాక్టర్ ఎన్ జి శబ్దే, డాక్టర్ ఆర్ డి మిశ్రా వంటి వారు ఉన్నారు. డా. ప్రసాద్ హిందీ అంటే చాలా ఇష్టపడేవాడు. యూనివర్శిటీ క్లాసులలో హిందీని ఒక సబ్జెక్ట్‌గా పరిచయం చేయడంలో ఆయన కృషి మరిచి పోలేనిది. "పంతొమ్మి దవ శతాబ్దానికి చెందిన కొంత మంది గొప్ప గణిత శాస్త్రజ్ఞులు" అనే పేరుతో ఆయన తన పుస్తకం లోని మొదటి వాల్యూమ్‌ను హిందీలోకి అనువదించాడు.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



# గ్రామీణ ప్రాంతాల్లో జాతర మహోత్సవాలు





**పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్**

**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో నిర్వహించిన జాతర మహోత్సవంలో పాల్గొని భ్రమ రాంబ మల్లికార్జున స్వామి వారికి పూజలు నిర్వహించారు, గ్రామాల్లో జాతర పండుగలా నిర్వహించుకుని అందరూ ఒకచోట చేరడంతో ఆహ్లాదకర వాతావరణం చోటు చేసుకుంటుంది అన్నారు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా స్వామివారు చూడాలని ఆయన కోరినట్లు తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బీద,బడుగు బలహీన వర్గాల వారికి సరైన న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు ఆరు పథకాలతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, పూర్తిస్థాయిలో అమలవుతాయని ధీమా వ్యక్తం చేశారు జాతర నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్ ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ జనాబాయి, నరేష్, మహేందర్ రెడ్డి,మహేష్, ప్రతాప్ రెడ్డి,సత్యా నారాయణ యాదవ్, శ్రీశైలం యాదవ్, లక్ష్మణ్ యాదవ్,నర్సింలు యాదవ్, మహేందర్ యాదవ్, గ్రామ పెద్దలు, ప్రజలు, జాతర నిర్వాహకులు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న పోలీసులు



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను శనివారం పట్టుకొన్నట్లు లోకేశ్వరం ఎస్సై రాజు తెలిపారు. అవర్గ గ్రామం నుండి మరో ప్రాంతానికి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న క్రమంలో ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకొని సంబంధిత రెవిన్యూ అధికారులకు అప్పజెప్పనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు ఉంటేనే ఇసుకను తరలించాలన్నారు. అక్రమంగా ఇసుక రవాణ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సైన్స్ అభివృద్ధికి ఆదినారాయణ విశేష కృషి

**ఆదినారాయణ మృతి సమాజానికి తీరని లోటు**



**వాస్తవ నేస్తం,కోదాడ:** మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యుడు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు ముంద్రా ఆదినారాయణ మృతి సమాజానికి తీరని లోటు అని కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి.సుబ్బారావు అన్నారు. శనివారం పట్టణంలోనిస్థానిక పెన్షనర్స్ భవనంలో ఏర్పాటుచేసిన వారి సంతాప కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించి 20 ఏళ్లుగా జనవిజ్ఞాన వేదికలో పనిచేస్తూ సమాజంలో మార్పు తెచ్చేందుకు వారు విశేషంగా కృషి చేశారని వారి సేవలను కొనియాడారు.చిన్నారుల్లో సైన్స్ పట్లఅభిరుచి కల్పించడానికి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి సైన్స్ అభివృద్ధికి వారు ఏనలేని సేవలు అందించారని వారి సేవలను స్మరించారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు, ఆంజనేయులు, జాఫర్, డీఎన్ స్వామి, పివి. దుర్గా ప్రసాద్,రామ నర్సయ్య, బడుగుల. సైదులు, పాషా, సైదులు, బొల్లు. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**సీఐ అశోక్**



**వాస్తవ నేస్తం, సంగారెడ్డి:** క్రీడలతోనే మానసిక ఉల్లాసమని, క్రీడలు ఆడడంతో ఆరోగ్యంగా ఉంటారని సంగారెడ్డి రూరల్ సిఐ అశోక్ కుమార్ అన్నారు. శనివారం మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొన్న శంకర్ రెడ్డి సహకారంతో పోతిరెడ్డి పల్లి ప్రీమియర్ లీగ్ సీజన్-4 క్రికెట్ టోర్నమెంట్ ను క్రికెట్ క్రీడలను ఆయన ప్రారంభించారు. కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి ప్రారంభోత్సవానికి వచ్చిన సీఐను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. క్రీడలతో మానసిక ఒత్తిడి దూరమవుతుందన్నారు. క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించేందుకు కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి సిఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## జీరో కరెంట్ లేని బిల్లు ఆనందాన్ని నింపింది



**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో మేనిఫెస్టో ఇచ్చిన హామీలలో గృహ జ్యోతి ఒకటి వాటిని ప్రభుత్వం ఇప్పుడు అమలు చేయడంతో జీరో బిల్లు వచ్చిన వారి ఇంట్లో ఆనందాన్ని నింపుతుంది. శనివారం మండలంలోని తోషం గ్రామంలో విద్యుత్ శాఖ ఆపరేటర్ బాలాజీ ప్రతి ఇంటికి వెళ్లి మీటర్ నెంబర్ కొట్టి జీరో బిల్లు స్లిప్ ఇవ్వగా వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ రవీందర్ గౌడ్



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో మల్లికార్జున స్వామి జాతర మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని మల్లన్న స్వామి కృపా కటాక్షాలు ఎల్లవేళ మన అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు మరియు ఈ కార్యక్రమంలో జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, పోతారం ఎంపీటీసీ జనాభాయ్, పోతారం మాజీ సర్పంచ్ ఎంపీ అశోక్, ఊట్ల ఉప సర్పంచ్ జింకల రవి, ఊట్ల వార్డ్ మెంబర్ పూజారి శ్రీకాంత్, యువ నాయకులు నరేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్, జిన్నారం ఎస్సీ సెల్ అధ్యక్షులు అన్నారం సాయిలు, ఊట్ల గ్రామ కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంగు రాజు, మహేష్ యాదవ్, వంశీ, ప్రవీణ్, టిల్లు యాదవ్, శ్రీనివాస్, రవి, భాస్కర్, గణేష్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరగకముందే స్పందించాలి



**వాస్తవ నేస్తం,ఏర్గట్ల:** మండలం గుమ్మిర్యాల్ నుండి జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కోమటి కొండాపూర్ వెళ్లే మార్గంలో పాటి హనుమాన్ మందిరం సమీపంలో పొచ్చెరువు కాలువపై వేసిన కల్వర్టు స్లాబ్ కు వేసిన మొరం పూర్తిగా కొట్టుకొనిపోవడంతో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గత రెండు నెలలుగా సమస్య ఉన్నప్పటికీ అధికారులు గానీ నాయకులు గాని పట్టించుకోకవడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమస్య ను ఆర్ అండ్ బీ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు



**దర్శించుకున్న కాట దంపతులు**

**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** మీన్ పూర్ మునిసిపాలిటీ బీరంగూడలోని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ మరియు వారి సతీమణి సంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఆ పరమేశ్వరునికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబద్ధతకు, అచంచల విశ్వాసానికి, త్యాగానికి ప్రతీకగా ఉపవాస దీక్షలతో, జాగారాలతో శివరాత్రి పండుగను హిందువులు జరుపుకుంటారని, సృష్టి లయకారునిగా శివున్ని భక్తి ప్రపత్తులతో కొలుచుకుంటారని తెలంగాణ ప్రజలకు, పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు ఆ మహాశివుడు ఆయురారోగ్యాలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని కాట శ్రీనివాస్ గౌడ్ ఆ పరమేశ్వరుడిని వేడుకున్నానన్నారు

## పుట్టినరోజు సందర్భంగా శాంతి నిలయంలో అనాధ దివ్యాంగ పిల్లలకు పండ్లు పంపిణీ



**వాస్తవ నేస్తం,బోనకల్:** స్థానిక బోనకల్ మండల కేంద్రం శాంతి నిలయంలో శనివారం నాడు నర్సంశెట్టి నరేష్,బేబీ మొదటి సంవత్సరం వివాహ దినోత్సవం మరియు నర్సంశెట్టి నరేష్ మేనకోడలు వేదాన్ని 3 సంవత్సరం పుట్టినరోజు సందర్భంగా శాంతి నిలయంలో అనాధ దివ్యాంగ పిల్లల మధ్య పెళ్లి రోజు,పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తర్వాత పిల్లలకు పండ్లు,బ్రెడ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేష్ మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని ఉన్నంతకాలం సామాజిక బాధ్యతతో సేవ చేయాలనే ఆలోచన ఉందని పేర్కొన్నారు. శాంతి నిలయంలో పుట్టిన రోజు జరుపుకున్న వేదాన్షికి మరియు పెళ్ళి రోజు జరుపుకున్న నరేష్ దంపతులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవా సుధాకర్,బండి పవన్, బోనకల్లు శాంతి నిలయం వ్యవస్థాపకురాలు సిస్టర్ అల్ఫీ, సిస్టర్ బ్రూస్లీ,మరియు సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శివ పార్వతుల ఆశీస్సులతో ప్రజలు బాగుండాలి

**- నీలం మధు ముదిరాజ్**



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** శివపార్వతుల ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో పరిఢవిల్లాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు.అమీన్పూర్ మండలం కిష్టారెడ్డి పేట శివాలయంలో జరిగిన శివపార్వతుల కల్యాణంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అర్ధనారీశ్వరుడు, సృష్టి లయకారుడు పరమ శివుడిని కొలిస్తే సకలసమస్యలు పరిష్కరమవుతా యన్నారు. మహాశివరాత్రి పవిత్రమైన పండుగ అని, శివ పార్వతులు వివాహం జరిగిన రోజు అన్నారు. శివరాత్రి సందర్భంగా శివారాధన చేస్తూ శివపార్వతుల కల్యాణంలో పాల్గొంటే అన్ని పాపాలకు ప్రాయశ్చిత్తం లభించి కోటి జన్మలపుణ్యం దక్కుతుందని ప్రజలు విశ్వసిస్తారని తెలిపారు. ఆపరమ శివుడు ఆశిస్సులతో ప్రజలంతా బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సుదర్శన్, మహేష్, సింగారం నవీన్, లింగారెడ్డి, కృష్ణ, మురళి కృష్ణ, ఉత్సవ నిర్వాహకులు, ఎన్ఎం ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 75 అసెంబ్లీ, 23 పార్లమెంటరీ నియోజకవర్గాలు పూర్తి

**మిగిలినవి పాత వాళ్లేనా**

**విజయవాడ :** ఏపీలో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఖరారును వేగవంతం చేస్తోంది. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్న సీఎం జగన్.. వివిధ సర్వేల ఆధారంగా నేతలకు టికెట్లు ఖరారు చేస్తున్నారు. కొంతమంది సిట్టింగ్‌లకు టికెట్లు నిరాకరిస్తుండగా.. వారి నియోజకవర్గాల్లో వేరేవారిని ఇంచార్జ్‌లుగా నియమిస్తున్నారు. ఇక మరింతకొంతమంది ఎమ్మెల్యేలను వేరే నియోజకవర్గాలకు షిఫ్ట్ చేస్తున్నారు. ఇప్పటివరకు ప్రకటించిన 11 జాబితాల్లో 75 అసెంబ్లీ, 23 ఎంపీ స్థానాలను వైసీపీ ఇంచార్జ్‌లను ప్రకటించింది. 175కి 175 స్థానాలు గెలుచుకోవాలని పదే పదే చెబుతున్న జగన్.. రానున్న ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలని భావిస్తున్నారు. ఐ ప్యాక్‌తో పాటు వివిధ సర్వే సంస్థల నుంచి రిపోర్టులు తెప్పించుకుంటున్నారు. గెలుపు అవకాశాలు ఉండే నేతలకు మాత్రమే టికెట్లు ప్రకటిస్తున్నారు. లేకపోతే టికెట్లు ఇచ్చేది లేదని నేరుగా చెప్పేస్తున్నారు. టికెట్ దక్కని నేతలకు పార్టీలో కీలక పదవులు ఇస్తామని హామీ ఇస్తున్నారు.

## జాతీయ క్రీడలకు బోనకల్ క్రీడాకారులు ఎంపిక

**వాస్తవ నేస్తం,బోనకల్:** డాక్టర్ ఏఎస్ రావు నగర్ హైదరాబాద్ నందు మార్చి 8న జరిగిన జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఫైనల్ సెలక్షన్లో బోనకల్లుకు చెందిన ముగ్గురు క్రీడాకారులు టీ జ్యోతిర్మయి,కే రూప,జే ఓంకార్ ఎంపికయ్యారు.ఒకేసారి ముగ్గురు బోనకల్ మండలానికి చెందినవారు ఎంపిక కావడం విశేషం.బాల్ బ్యాడ్మింటన్ కి ఎంపికైన క్రీడాకారులలో టి జ్యోతిర్మాయి స్థానిక బోనకల్ ప్రభుత్వ పాఠశాల నందు ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నది. ఈమె గతంలో సబ్ జూనియర్ విభాగంలో చత్తీస్గడ్ రాష్ట్రం రాయపూర్ నందు జాతీయ పోటీల్లో పాల్గొనడం జరిగింది.వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస రావు, అధ్యాపకుల ప్రోత్సాహం జ్యోతిర్మాయికి ఎంతగానో ఉంది.తమ విద్యార్థి ఎంపిక పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.మరో క్రీడాకారిణి కే రూప బోనకల్ గురుకుల కళాశాల నందు తొమ్మిదో తరగతి చదువుతున్నది.ఈమె గతంలో సబ్ జూనియర్ విభాగంలో జాతీయ పోటీల్లో పాల్గొనడం జరిగింది.మార్చి 8న జరిగిన జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జాతీయ క్రీడలకు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ పార్వతి,వ్యాయామ ఉపాధ్యాయులు స్వాతి సంధ్యారాణిలు అధ్యాపక బృందం తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమ పాఠశాల విద్యార్థులు ఆటల్లో విద్యాసాధనలో అనేకమంది జాతీయ రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మరో క్రీడాకారుడు జై ఓంకార్ ప్రస్తుతం ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎస్ఆర్ఎన్ విజయ అన్నారు నందు మొదటి సంవత్సరం విద్యనభవిస్తున్నాడు తండ్రి వ్యాయామ ఉపాధ్యాయుడు రామకృష్ణ ప్రోత్సాహంతో ఆటల్లో ప్రావీణ్యత సంపాదించి నేడు జూనియర్ జాతీయ పోటీలకు ఎంపిక కావడం జరిగింది.కోచ్ అమరేసి లింగయ్య ప్రోత్సాహం ఎంతగానో ఉందని వారు తెలపడం జరిగింది. జాతీయ పోటీలకు ఎంపీ కాపాడిన వీరికి మార్చి 10వ తేదీ నుండి నాలుగో తేదీ వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగు పోటీలలో వీరు పాల్గొననున్నారు.వీరి ఎంపిక పట్ల జిల్లా బాల్ బ్యాడ్మింటన్ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు,



ఆర్గనైజింగ్ సెక్రటరీ అమరేసి లింగయ్య,పలువురు సీనియర్ క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** మహిళా దినోత్సవ సందర్భంగా భారతీయుల కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ పై వంద రూపాయలు తగ్గించిన సందర్భంగా సంగారెడ్డి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు లు ప్రధాని నరేంద్ర మోదీ గారికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పులి మామిడి రాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం వృత్తి శిక్షణలో నిర్వహించి రుణాలు మంజూరు చేస్తుందన్నారు. ఉజ్వల గ్యాస్ పథకం ద్వారా లక్షల మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీ దే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఓదెల మాణిక్ రావు, కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజు గౌడ్, సురేందర్, పట్టణ మరియు మండల అధ్యక్షులు ద్వారక రవి, శ్రీనివాస్, సుధాకర్, పాపన్న, శ్రీకాంత్ రెడ్డి, యువ మోర్చా నాయకులు బొర్ర ప్రవీణ్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు ఈశ్వరి, మీనా గౌడ్, మాధురి, పుణ్యవతి, తేజస్విని, శ్రీశైలం, ఆదిత్య, సందీప్, నల్ల సాయికిరణ్, కచల హరీష్, రవికుమార్, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.


## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు ఘన స్వాగతం



**వాస్తవం నేస్తవం,కోదాడ:** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శనివారం ఎర్రవరంలోని బాల ఉగ్ర నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణపవరం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ, మున్నూరు కాపు సంఘం నాయకులు వారికి స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని కార్యకర్తలు ఎవరు నిరాశ చెందవద్దని తెలిపారు. నాడు కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ససశ్యామలంగాఅభివృద్ధి పథంలో ముందుకు సాగిందని నేడు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో ప్రజలను ఎలా మోసం చేస్తుందో ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గణపవరం గ్రామం మాజీ సర్పంచ్ జాబిశెట్టి చంద్రమౌళి, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, పోశం పూర్ణయ్య, పోశం ఏడుకొండలు, కత్తి వెంకటేశ్వరరావు, బోర్ర చంద్రమౌళి, పుప్పాల రంజిత్, ఇప్పాల చంద్రశేఖర్, పాశం నరేష్, శంకర శెట్టి గోపాల్ రావు, నల్లని చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేషెంట్ల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న ఆరోగ్య సిబ్బంది

**ఆరోగ్య సిబ్బందిపై తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న పేషెంట్లు**



**వాస్తవ నేస్తం, గుడిహత్నూర్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వచ్చే రోగుల పట్ల సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారు.ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు కొందరు సిబ్బంది దబాయించి మాట్లాడుతూ దురుసుగా ప్రవర్తిస్తూ ఇష్ట రాజ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. డ్యూటీ టైంలో డ్రెస్ కోడ్ నిబంధనలు పాటించకుండా తమ విధులను నిర్వహిస్తున్నారు. అక్కడికొచ్చే రోగులకు వైద్య సిబ్బంది ఎవరో తెలియక అయోమయానికి గురి అవుతున్నారు.విధులకు టైం కు హాజరు కాకుండా దర్జాగా లేట్ గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారు.ఇదే విషయం సదురు పేషెంట్ మండల వైద్యాధికారి డాక్టర్ శ్యాంసుందర్ ను అడగగా వారికి ఎలాంటి డ్రెస్ కోడ్ అవసరం లేదని వారికి డ్రెస్ వేసుకునే అంత సమయం కూడా ఉండదని వారు తమ పనిలో అధికంగా నిమగ్నమై ఉంటారు కాబట్టి వారికి డ్రెస్ అవసరం లేదని ఏకంగా డాక్టర్ పేషంట్లకు సమాధానం ఇవ్వడంతో వారు అవక్కయ్యారు. డాక్టర్ ప్రోత్సాహం తోనే సిబ్బంది రెచ్చిపోతున్నారని ఇక్కడికి వచ్చే రోగులు ఆరోపిస్తున్నారు.

# గవర్నర్ కోటాఎమ్మెల్సీలకు...

## ఇంక అంతా పద్ధతి...




**హైదరాబాద్ :** రేవంత్ ముఖ్యమంత్రి కావడం ఇష్టం లేదు. కాంగ్రెస్ అధికారంలో ఉండటం నచ్చడం లేదు. అందుకే ఓ సెక్షన్ మీడియా కోదండరాం, అమెర్ అలీ ఖాన్ ను రేవంత్ కావాలని బదనాం చేశాడని విమర్శలు చేస్తున్నది. రకరకాల కథనాలు వండి వారుస్తున్నది.. డిబేట్లకైతే లెక్కేలేదు. కానీ ఇక్కడే అది మర్చిపోతున్న సంగతి, విస్మరిస్తున్న విషయం ఒకటుంది. హైకోర్టు ఇలా తీర్పు ఇస్తుందని రేవంత్ రెడ్డి, ఇతర ప్రభుత్వ ముఖ్యులకు ఓ అంచనా ఉంది. కాకపోతే దాని కంటే ముందు వారు గవర్నర్ కు గౌరవం ఇచ్చారు. "మీ ఆదేశాల ప్రకారం" అంటూ.. విన్నవించారు. అందుకే ఆమె ప్రభుత్వ కేబినెట్ నిర్ణయాలను ఆమోదిస్తుందని భావించారు. అందువల్లే కదా కోదండరాం, జర్నలిస్టు అమెర్ అలీ ఖాన్ ను ఎమ్మెల్సీలుగా నియమించాలని నిర్ణయం తీసుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గవర్నర్ ఆమోదముద్ర కోసం పంపింది. విభేదాలు లేవు గవర్నర్ కూడా ఆమోదముద్ర వేసింది.. కానీ హైకోర్టు ఇందుకు విరుద్ధంగా తీర్పు ఇచ్చింది. భారత రాష్ట్ర సమితి గతంలో నిర్ణయించిన దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అయితే ఇక్కడ వారికి దక్కే ఫాయిదా ఏదీ ఉండకపోవచ్చు. తీర్పు వెలువరించే విషయంలో హైకోర్టు కొన్ని వ్యాఖ్యలు చేసింది. "వాళ్ల అర్హతలకు సంబంధించిన వివరాలు కావాలంటే క్యాబినెట్ నుంచి తెప్పించుకుంటాం. వారి నియామకాన్ని పున: పరిశీలిస్తాం" అని వ్యాఖ్యానించింది. నిబంధన ప్రకారం అది కచ్చితంగా జరగాలి. అందువల్లే హైకోర్టు కోదండరాం, అలీ ఖాన్ నియామకానికి సంబంధించిన జీవోను కొట్టివేసింది.హైకోర్టు తీర్పు వరకే పరిమితమైంది. గవర్నర్ విచక్షణాధికార పరిధిలోకి ప్రవేశించలేదు. ఇదే ఇప్పుడు అందరి మెదళ్ళను తొలుస్తున్న ప్రశ్న. అయితే ఇక్కడే మళ్ళీ మరొక విధానం ప్రారంభమవుతుంది. గవర్నర్ క్యాబినెట్ నుంచి వివరాలు అడుగుతుంది. గత క్యాబినెట్ ప్రస్తుతం లేదు కాబట్టి.. కోదండరాం, అలీ ఖాన్ నియామకాన్ని రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది కాబట్టి.. ప్రస్తుత క్యాబినెట్ ఆ వివరాలు గవర్నర్ కు అందిస్తుంది. (ఒకవేళ పాత క్యాబినెట్ ఉన్నప్పుడు ఈ తీర్పు కనుక వచ్చి ఉంటే కథ వేరే తీరుగా ఉండేది) ప్రస్తుతం గవర్నర్ కు, ప్రభుత్వానికి ఎటువంటి విభేదాలు లేవు కాబట్టి కోదండరాం, అలీ ఖాన్ నియామకానికి ఆమోదముద్ర వేస్తుంది. వాస్తవానికి హైకోర్టు చెప్పినట్టు అభ్యర్థుల అర్హతల మీద ఏమైనా సందేహాలు ఉంటే క్యాబినెట్ అభిప్రాయాలు కచ్చితంగా తెప్పించుకోవాలి. సో ఇప్పుడు జరిగేది అదే కాబట్టి.. పెద్ద ఇబ్బంది లేదు. ఒకవేళ వారు గవర్నర్ కోటాలో నియమితులై ఉంటే.. వివిధ రంగాల్లో సేవ చేస్తున్న వారి ఉండాలి. ఈ జాబితాలో రాజకీయ నాయకులపై నిషేధం వంటి నిబంధన లేదు. సాధారణంగా ఇలాంటి వాటిని అధికారంలో ఉన్న ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకొని, సంబంధిత దస్త్రాన్ని గవర్నర్ కు పంపిస్తుంది. గవర్నర్ కూడా దానికి ఆమోదం ముద్ర వేస్తారు. కానీ కోదండరాం, అలీ ఖాన్ విషయంలో జరిగింది వేరు.గతంలో కౌశిక్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం గవర్నర్ దృష్టికి పంపింది. గవర్నర్ తిరస్కరించడంతో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ఆమెను రకరకాలుగా విమర్శించింది. సొంత పత్రికలో అవమానించింది. ఎంత గవర్నర్ అయినా ఆమె కూడా ఒక మనిషే కాబట్టి సహజంగా గత ప్రభుత్వంపై కోపం ఉంది. అందుకే తన విచక్షణాధికారాన్ని ఉపయోగించి దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ను పక్కన పెట్టింది. వాస్తవానికి నిబంధనల ప్రకారం శ్రవణ్ అర్హుడే. కానీ గత ప్రభుత్వం తనను పెట్టిన ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని గవర్నర్ తన విచక్షణాధికారాన్ని ఉపయోగించింది.హైకోర్టు తీర్పు వెలువరించినప్పటికీ గవర్నర్ విచక్షణాధికారాల పరిధిలోకి ప్రవేశించలేదు. ఆ అధికారాలకు సంబంధించి జోక్యం చేసుకోలేదు. ఒకవేళ అది జరిగి ఉంటే గవర్నర్ తనకున్న అధికారాల మీద కోర్టును స్పష్టత అడిగేది. అప్పుడు ఆ కేసు మరింత తీవ్రమయ్యేది. ఇప్పుడిక గవర్నర్ కూడా ఆ ఇద్దరు ఎమ్మెల్సీల నియామకాన్ని ఆపలేరు. ఈ విషయాన్ని మోడీ, అమిత్ షాకు చెప్పకుండా ఉండలేరు. సో మొత్తానికి కోదండరాం, అలీ ఖాన్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలు అవుతున్నారు. ఎమ్మెల్సీలయిన మరుసటి క్షణమే కోదండరాం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారట.. రేవంత్ రెడ్డి మదిలో కూడా అదే ఆలోచన ఉందట. కెసిఆర్ కు మరొక కౌంటర్ ఇవ్వడానికి రేవంత్ రెడ్డి రెడీగా ఉన్నాడన్నమాట.. వారెవా భలేగా ఉంది పో తెలంగాణ రాజకీయం.

## అటు కాంగ్రెస్... ఇటు బీజేపీ... రాలిపోతున్న గులాబీ రేకులు

**హైదరాబాద్ :** పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ అగ్ని పరీక్ష ఎదుర్కొంటోంది. 17 నియోజకవర్గాల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు కరువయ్యారు. మొన్నటి వరకు పోటీకి రెడీ అన్న నేతలు.. ఇప్పుడు ఒక్కొక్కరుగా.. పోటీకి ససేమిరా అంటున్నారు. నల్గొండ నుంచి బరిలోకి దిగుతానన్న శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు అమిత్ పోటీకి నుంచి తప్పుకుంటున్నానని ఇప్పటికే పార్టీకి సంకేతాలు ఇచ్చాడు. గత లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుమారుడు సాయి కూడా పోటీకి వెనుకడుగు వేస్తున్నారట. మల్కాజిగిరిలో తన కొడుకు భద్రారెడ్డిని బరిలోకి దించుతానని.. నిన్న మొన్నటి వరకు చెప్పిన మాజీ మంత్రి మల్లారెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావును కలిసి.. తమ ఫ్యామిలీ నుంచి పోటీ చేయబోమని తేల్చి చెప్పేశారట. చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డి తాను పోటీకి సిద్ధంగా లేనని పార్టీకి ఇప్పటికే సంకేతాలు ఇచ్చారట.ఇక వరంగల్, మహబూబాబాద్, ఆదిలాబాద్, పెద్దపల్లి, మహబూబ్‌నగర్, భువనగిరి లాంటి నియోజకవర్గాల్లో పోటీ చేస్తాం, కానీ పార్టీయే ఖర్చులు భరించాలంటున్నారు నేతలు. ఇలాంటి పరిస్థితి వస్తుందని బీఆర్ఎస్ కలలో కూడా ఊహించి ఉండదు. పార్టీ స్థాపించిన నాటి నుంచి ఇప్పటి వరకు తొలిసారి ఇలాంటి గడ్డు పరిస్థితి ఎదుర్కొంటోంది గులాబీ పార్టీ. దీనికితోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొరొక్కరు రేవంత్ ఇంటికి క్యూ కడుతున్నారు. పార్టీలో ఉంటూనే మీకు తోడుగా ఉంటామని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రేవంత్‌ను కలిసి వస్తున్నారు.మాజీ సీఎం కేసీఆర్ సొంత జిల్లా అయిన మెదక్ నుంచి నలుగురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి కలిసొచ్చారు. ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరకపోయినా.. ఆయన భార్య జెడ్పీ ఛైర్మన్ సునీతా రెడ్డి, తీగల కృష్ణారెడ్డి ఆయన కోడలు జెడ్పీ ఛైర్మన్ అనితారెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, భద్రచాలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఇటీవలె రేవంత్‌తో భేటీ అయ్యారు.హైదరాబాద్ మాజీ మేయర్, డిప్యూటీ మేయర్‌లు కాంగ్రెస్‌లోకి జంప్ అయ్యారు. వరంగల్ మేయర్ గుండు సుధారాణి రేవంత్‌ను కలిశారు. రామగుండం, వరంగల్ మున్సిపల్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు కాంగ్రెస్ బాట పట్టారు. తెలంగాణ వ్యాప్తంగా మున్సిపాలిటిల్లో మెంబర్స్ అంతా జంప్ అవుతున్నారుకాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. ప్రజలకు కొద్దిరోజుల్లోనే బీఆర్ఎస్ యాదికొస్తుందని పార్టీ శ్రేణులకు.. కేసీఆర్, కేటీఆర్ భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అయినా, కింద స్థాయి నుంచి పైస్థాయి వరకు తమ రాజకీయ భవిష్యత్తును చూసుకుంటూ కొంతమంది కాంగ్రెస్ బాట పడితే మరికొందరు బీజేపీ బాట పట్టారు. జహీరాబాద్ సిట్టింగ్ ఎంపీ బిబి పాటిల్, నాగర్‌కర్నూల్ సిట్టింగ్ ఎంపీ రాములు ఆయన కొడుకు భరత్ కూడా కాషాయ కండువ కప్పుకోగా.. పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేత కాంగ్రెస్‌లో చేరారు. దీంతో సిట్టింగ్ స్థానాల్లో బీఆర్ఎస్ కొత్త అభ్యర్థులను వెతుక్కోవాల్సి వస్తోంది. అసలే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ దెబ్బపడగా.. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు గులాబీ పార్టీకి ఊపిరిసలపనివ్వట్లేదు..!రెండు జాతీయ పార్టీల మధ్య బీఆర్ఎస్ నలిగిపోతోంది. జాతీయ పార్టీ అని టీఆర్ఎస్‌ను తీసేసి బీఆర్ఎస్ అని పెట్టుకుని అటు జాతీయ పార్టీకి ఇటు ప్రాంతీయ పార్టీకి కాకుండా పోయింది బీఆర్ఎస్.

# స్థానిక వార్తలు

# వ్యాపార రంగంలో మహిళలకు సవాళ్లెన్నో

**న్యూఢిల్లీ:** మనదేశంలో మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం కోసం, సాధికారత కోసం ప్రయత్నిస్తూ ఎంట్రప్రెనార్‌షిప్ (వ్యవస్థాపకత) రంగంలోకి పెద్ద ఎత్తున వస్తున్నారు. వివిధ పరిశ్రమలలో తమదైన ముద్ర వేస్తున్న మహిళా పారిశ్రామికవేత్తల సంఖ్య పెరిగినప్పటికీ, వాళ్లకు సవాళ్లేమీ తక్కువగా లేవు. వ్యాపారాన్ని అభివృద్ధి చేసే వినూత్న ఆలోచనలు ఉన్నప్పటికీ, చాలా మంది మహిళలు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని, నిధుల మద్దతును పొందడంలో అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. ఈ అసమానతను, అంతరాన్ని తగ్గించడానికి పోటీ వ్యాపార రంగంలో అభివృద్ధి చెందడానికి మహిళా వ్యాపారవేత్తలను శక్తివంతం చేయడానికి తగిన మద్దతు, కార్యక్రమాలు అవసరం. 2021 సంవత్సరంలో పనిప్రదేశాల్లో మహిళల సంఖ్య 21 శాతం నుంచి 2023లో 26 శాతానికి చేరుకుందని, ఇది మంచి విషయమని గ్రేట్ ప్లేస్ టు వర్క్? సీఈఓ యశస్విని రామస్వామి అన్నారు. పని ప్రదేశాల్లో తగిన వసతులను పెంపొందించడంలో భారతదేశం గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ, సామాజిక-, ఆర్థిక అవరోధాలు ఇప్పటికీ తొలగిపోలేదని అభిప్రాయపడ్డారు. వాళ్లు మరింత శక్తివంతంగా మారే వాతావరణాన్ని సృష్టించాలని రామస్వామి అన్నారు. మహిళలకు అనుకూలమైన పని వాతావరణాన్ని నిర్మించిన సంస్థలు చాలా లాభపడతాయని, ఉత్పాదకత ఎక్కువగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. యెస్ మేడమ్ సహ-వ్యవస్థాపకురాలు ఆకాంక్ష విష్ణోయ్ మాట్లాడుతూ, మహిళలు అభివృద్ధి చెందడానికి సహాయక వాతావరణాన్ని సృష్టించడం ద్వారా ఈ అడ్డంకులను పరిష్కరించవచ్చని అన్నారు. నిధుల సేకరణ విషయంలో మహిళా పారిశ్రామికవేత్తలు చాలా సవాళ్లను ఎదుర్కొంటున్నారు. నిధుల ప్రక్రియలో లింగ పక్షపాతం బాగా ఉందని



పరిశోధనలు చెబుతున్నాయి. దాదాపు 62 శాతం మంది మహిళా పారిశ్రామికవేత్తలు ఏదో ఒక రకమైన పక్షపాతాన్ని అనుభవిస్తున్నారు. పెట్టుబడిదారుల విశ్వాసాన్ని, నిధుల మద్దతును పొందడానికి మహిళలు తంటాలు పడుతున్నారు. 2022-2023 మధ్య మహిళల నేతృత్వంలోని స్టార్టప్‌లు సేకరించిన నిధులలో 2.4 బిలియన్ డాలర్ల నుంచి 480 మిలియన్ డాలర్లకు తగ్గిపోయాయని పిక్‌మైవర్క్ సహ-వ్యవస్థాపకురాలు కాజల్ మాలిక్ చెప్పారు. ఎంట్రప్రెన్యూర్‌షిప్‌లో లింగవైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి కార్యక్రమాలు ఉన్నప్పటికీ, మహిళలకు తగినంత తోడ్పాటు దక్కడం లేదు. లింగ భేదం లేకుండా పారిశ్రామికవేత్తలందరికీ సమాన అవకాశాలను నిర్ధారించడానికి మరింత సమిష్టి కృషి అవసరమని ఆమె అన్నారు. చాలా పరిశ్రమల్లో పురుషాధిక్యత ఉండటం వాస్తవమని మాలిక్ అన్నారు. కోటో సహ-వ్యవస్థాపకురాలు అపర్ణా ఆచారేకర్ మాట్లాడుతూ మహిళా పారిశ్రామికవేత్తలు పక్షపాతం, ప్రాతినిధ్యం లేకపోవడం, వెంచర్ ఫండింగ్ దొరక్కపోవడం వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నారని అన్నారు.

## బ్యాండ్ల వేలానికి తేదీ ఖరారు



**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం మొబైల్ ఫోన్ సేవల కోసం నిర్దేశించిన స్పెక్ట్రమ్ బ్యాండ్ల వేలాన్ని మే 20న ప్రారంభించనుంది. వీటి ప్రాథమిక ధరను రూ.96,317.65 కోట్లుగా నిర్ణయించింది. వేలానికి దరఖాస్తులను ఆహ్వానిస్తూ టెలికాం విభాగం ఇటీవల నోటీసు జారీ చేసింది. దివాలా ప్రక్రియలో ఉన్న కంపెనీల వద్ద ఉన్న స్పెక్ట్రమ్‌ను వేలానికి పెట్టనున్నారు. అదే సమయంలో కొన్ని టెలికాం కంపెనీల వద్ద ఉన్న స్పెక్ట్రానికి ఈ ఏడాది గడువు తీరనుండడంతో ఆ ఫ్రీక్వెన్సీలనూ ఈ వేలంలో జత చేయనున్నారు. దీంతో ప్రస్తుతం 800, 900, 1800, 2100, 2300, 2500, 3300 మెగాహెర్ట్జ్‌తో పాటు 26 గిగాహెర్ట్జ్ బ్యాండ్ స్పెక్ట్రమ్ అందుబాటులోకి వచ్చింది. దరఖాస్తులకు చివరి తేదీ ఏప్రిల్ 22గా నిర్ణయించారు. తుది బిడ్డర్ల జాబితా మే 9న విడుదల చేస్తారు. నమూనా వేలం మే 13, 14 తేదీల్లో నిర్వహిస్తారు. వాస్తవ వేలాన్ని మే 20 నుంచి చేపడతారు. బిడ్డింగ్‌ను వేలంలో గెలుచుకున్నవారికి 20 ఏళ్ల పాటు స్పెక్ట్రమ్ కేటాయిస్తారు. 20 సమాన వార్షిక వాయిదాల్లో ఇందుకు చెల్లింపులు చేయాలి. దీనికి వడ్డీ రేటు 8.65 శాతంగా నిర్ణయించారు. కనీసం 10 ఏళ్ల అనంతరం స్పెక్ట్రమ్ సరెండర్ అవకాశం ఇస్తారు. ఈసారి వేలంలో స్పెక్ట్రమ్ వినియోగ ఛార్జీలు(ఎస్‌యూసీ) లేవు. బ్యాంకు హామీలనూ సమర్పించాల్సిన అవసరం లేదు.

## బ్యాంకు ఉద్యోగుల వేతనాలు 17% పెంపు



**న్యూఢిల్లీ:** బ్యాంకు ఉద్యోగుల వార్షిక వేతనం 17% పెరగనుంది. ఇందుకు సంబంధించి ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్, బ్యాంక్ ఉద్యోగుల సంఘాల మధ్య శుక్రవారం ఒప్పందం కుదిరింది. ఇందువల్ల ప్రభుత్వ రంగ బ్యాంకులకు ఏడాదికి అదనంగా రూ.8,284 కోట్లు ఖర్చుకానుంది. ఈ వేతన పెంపు 2022 నవంబరు నుంచి అమలు రానుంది. దీంతో దాదాపు 8 లక్షల మంది బ్యాంకు ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు. బ్యాంకులు వారానికి 5 రోజులే పనిచేసేలా, అన్ని శనివారాలను సెలవుగా గుర్తించడానికి ఆలిండియా బ్యాంక్స్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ ఒప్పుకుంది. ఇందుకు ప్రభుత్వ అనుమతి లభించాల్సి ఉంది. ప్రభుత్వం నోటిఫికేషన్ తర్వాత సవరించిన పనిగంటలు అమల్లోకి వస్తాయి. 8088 డీఏ పాయింట్లను కలిపిన తర్వాత సిబ్బందికి కొత్త వేతన స్కేళ్లను రూపొందించారు. కొత్త వేతన సెటిల్‌మెంట్ ప్రకారం.. మహిళా ఉద్యోగులు మెడికల్ సర్టిఫికేట్ సమర్పించకుండానే నెలకు ఒక సిక్ లీవ్ తీసుకునే సౌలభ్యం ఉంది. ఉద్యోగి రిటైర్‌మెంట్ సమయంలో 255 రోజుల వరకు ప్రివిలేజ్డ్ లీవ్‌లను నగదుగా మార్చుకోవచ్చు. విధుల్లో మరణించినా, ఈ మొత్తం సంబంధీకులకు చెల్లిస్తారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, పెన్షన్/ఫ్యామిలీ పెన్షన్‌తో పాటు నెలవారీ ఎక్స్‌గ్రేషియా అందిస్తారు. 2022 అక్టోబరు 31న, అంతకుముందు పెన్షన్ అందుకునేందుకు అర్హత ఉన్నవారికి ఇది వర్తిస్తుంది.

# ఉల్లి కోసం కేంద్ర సర్కార్ ప్రత్యేక ప్రణాళిక..

**న్యూఢిల్లీ:** ప్రస్తుతం ఉల్లి ధరలు అదుపులో ఉన్నప్పటికీ భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసింది. ఉల్లి ద్రవ్యోల్బణాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం ఫూల్‌ప్రూఫ్ ప్లాన్‌ను రూపొందించింది. ఆ తర్వాత ఉల్లికి సంబంధించి సంక్షోభం ఏర్పడినా సామాన్యులు మాత్రం కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. గతేడాది ఉల్లి ధరలు సామాన్య ప్రజలను కంటతడి పెట్టించాయి. ధరలను నియంత్రించేందుకు, అలాగే ఉల్లి కొరత లేకుండా ఉండేందుకు ప్రభుత్వం ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించింది. ఉల్లికి సంబంధించి ప్రభుత్వం ఎలాంటి ప్రణాళిక రూపొందించిందో చూద్దాం.. ప్రభుత్వం ఈ ఏడాది ఐదు లక్షల టన్నుల ఉల్లిని బఫర్ స్టాక్ కోసం కొనుగోలు చేయాలని యోచిస్తోంది. ధరలు పెరిగినప్పుడు వాటిని నియంత్రించడానికి దీనిని ఉపయోగించవచ్చు. ప్రభుత్వం తరపున ఎన్‌సిసిఎఫ్ (నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్), నాఫెడ్ (నేషనల్



అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) వంటి ఏజెన్సీలు ఉల్లిని కొనుగోలు చేయనున్నాయని వర్గాలు తెలిపాయి. ఆహార, వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ గత ఏడాది ఐదు లక్షల టన్నుల బఫర్ స్టాక్‌ను రూపొందించింది. ఇందులో ఇంకా లక్ష టన్నులు అందుబాటులోనే ఉన్నాయి. బఫర్ స్టాక్ నుండి రాయితీ ధరలకు ఉల్లిపాయలను విక్రయించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ధరలను నియంత్రించడంలో సహాయపడిందని వర్గాలు తెలిపాయి. ఉల్లి ఎగుమతులపై నిషేధం ఎత్తివేతపై ప్రభుత్వం ఈ నెలాఖరులో నిర్ణయం తీసుకోనుంది. ఈ నిషేధం మార్చి 31 వరకు ఉంటుంది. 2023-24లో ఉల్లి ఉత్పత్తి తగ్గుతుందన్న అంచనాల మధ్య బఫర్ స్టాక్‌ను రూపొందించాలనే ప్రభుత్వ ప్రణాళిక వచ్చింది.

# స్పోర్ట్స్

# టెస్టు క్రికెట్ చరిత్రలో ఒక సిరీస్..

# బద్ధలైన రికార్డులెన్నో!

భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన ఐదు టెస్టుల సిరీస్ లో రికార్డులు బద్ధలయ్యాయి. టీమిండియా 4-1తో సిరీస్ గెలుచుకోగా.. 'బజ్ బాల్' జట్టు కెప్టెన్ బెన్ స్టోక్స్‌కు తొలి ఓటమి ఎదురైంది. ఇంగ్లండ్‌ను చిత్తుగా ఓడించిన భారత్.. టెస్టుల్లో 178 విజయం నమోదు చేసింది. ఇప్పటివరకూ 579 టెస్టులు ఆడిన టీమిండియా 222 మ్యాచులను డ్రా చేసుకొని.. 178 సార్లు ఓటమిపాలైంది. అంతేకాదు ఇంగ్లండ్‌పై రికార్డు స్థాయిలో ఎనిమిదోసారి ఇన్నింగ్స్ తేడాతో జయభేరీ మోగించింది. దాంతో, ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పట్టికలో అగ్రస్థానం కైవసం చేసుకుంది. టెస్టు క్రికెట్ చరిత్రలో కొత్త రికార్డులు సృష్టించిన ఈ సిరీస్‌లో ఇరుజట్ల హిట్లర్లు సిక్సర్ల మోత మోగించారు. దాంతో, ఒకే సిరీస్‌లో 100 సిక్సర్లు నమోదైన తొలి సిరీస్‌గా భారత్, ఇంగ్లండ్ సిరీస్ రికార్డుల్లోకెక్కింది. ఐదు మ్యాచుల్లో భారత ఆటగాళ్లు 72 సిక్సర్లు బాదగా.. ఇంగ్లండ్ జట్టు వాటా 22 మాత్రమే. ఇందులో టీమిండియా యువ ఓపెనర్ యశస్వీ ఒక్కడే 26 సార్లు బంతిని స్టాండ్స్‌లోకి పంపడం గమనార్హం. మరోవైపు కెప్టెన్ రోహిత్ శర్మ 12వ టెస్టు శతకంతో దిగ్గజాలను దాటేశాడు. మొత్తంగా అంతర్జాతీయ క్రికెట్‌లో 48వ సెంచరీతో క్రిస్ గేల్ రికార్డును హిట్‌మ్యాన్ బ్రేక్ చేశాడు. అంతేకాదు డబ్ల్యూటీసీలో 7 సెంచరీలు బాదిన



తొలి క్రికెటర్‌గా రోహిత్ మరో రికార్డు తన పేరిట లిఖించుకున్నాడు.

**అశ్విన్‌కు వందో టెస్టు**

ఈ ఐదు టెస్టుల సిరీస్‌లో భారత స్పిన్ ఆల్‌రౌండర్ అశ్విన్ వందో మ్యాచ్ ఆడేశాడు. ధర్మశాలలో 100వ టెస్టు క్యాప్ అందుకున్న అతడు చిరస్మరణీయ ప్రదర్శనతో భారత్‌ను గెలిపించాడు. నూరో టెస్టులో 5 వికెట్లు తీసిన రెండో భారత బౌలర్‌గా ఈ స్పిన్ మాంత్రికుడు రికార్డు నెలకొల్పాడు. టీమిండియా నుంచి అనిల్ కుంబ్లే తొలిసారి ఈ ఫీట్ సాధించాడు. మొత్తంగా చూస్తే.. మురళీధరన్, దివంగత షేన్ వార్న్, కుంబ్లే తర్వాత వందో టెస్టులో 5 వికెట్లు పడగొట్టిన నాలుగో బౌలర్ అశ్వినే.

**సర్ఫరాజ్ డబుల్ ఫిఫ్టీ**

రాజ్‌కోట్‌లో డెబ్యూ క్యాప్ అందుకున్న సర్ఫరాజ్ ఖాన్ సెలెక్టర్ల నమ్మకాన్ని నిలబెట్టాడు. రంజీల్లో పరుగుల వరద పారించిన ఈ డాషింగ్ బ్యాటర్ ఇంగ్లండ్ బౌలర్లను చీల్చిచెండాడుతూ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ హాఫ్ సెంచరీలు బాదేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో 62 బంతుల్లోనే 66.. రెండో ఇన్నింగ్స్‌లో 78 బంతుల్లోనే 68 నాటౌట్‌తో అదరహో అనిపించాడు. దాంతో, అరంగేట్రం మ్యాచ్‌లో రెండు ఫిఫ్టీలు కొట్టిన నాలుగో భారత క్రికెటర్‌గా సర్ఫరాజ్ రికార్డుల్లోకెక్కాడు. అతడి కంటే ముందు దిల్వార్ హుస్సేన్, సునీల్ గవాస్కర్, శ్రేయస్ అయ్యర్‌లు ఈ ఫీట్ సాధించారు.

**తొలి సిరీస్‌లోనే అవార్డు**

శ్రీకర్ భరత్ స్థానంలో జట్టులోకి వచ్చిన ధ్రువ్ జురెల్ అరంగేట్రం సిరీస్‌లోనే రఫ్ఫాడించాడు. రాంచీ టెస్టులో సంచలన బ్యాటింగ్‌తో జట్టును ఒంటిచేత్తో గెలిపించిన జురెల్.. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు' అందుకున్నాడు. దాంతో, అజయ్ రత్రా తర్వాత తొలి టెస్టు సిరీస్‌లోనే ఈ అవార్డు అందుకున్న వికెట్ కీపర్‌గా జురెల్ రికార్డు నెలకొల్పాడు.

## 'బజ్ బాల్'పై కుర్రాళ్ల శివతాండవం..

## టీమిండియాకు అన్నీ మంచి శకునములే!



ఈ ఏడాది భారత పర్యటనను ఇంగ్లండ్ జట్టు ఎప్పటికీ మర్చిపోలేదేమో. సొంత గడ్డపై 'బజ్ బాల్' ఆటతో యాషెస్ సిరీస్ కాపాడుకున్న బెన్ స్టోక్స్ సేన టీమిండియా చేతిలో మాత్రం చావుదెబ్బ తిన్నది. అది కూడా విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, షమీ వంటి స్టార్ ఆటగాళ్లు లేని భారత్ జట్టు చేతిలో 4-1తో సిరీస్ కోల్పోయింది. రోహిత్ సేన సిరీస్ విజయం ఘనతంతా నూటికి నూరుపాళ్లు కుర్రాళ్లకే చెందుతుంది. అవును.. ఒకరా ఇద్దరా.. ఏకంగా నలుగురు కుర్రాళ్లు ఈ సిరీస్‌లో ఇంగ్లండ్‌పై శివతాండవం చేశారు. సీనియర్ల స్థానాన్ని తాము భర్తీ చేయగలమనే భరోసా కల్పించారు. యశస్వీ జైస్వా ల్ శుభ్‌మన్ గిల్‌లు తమ సత్తాను చాటుకోగా.. సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్‌లు వచ్చిన అవకాశాన్ని రెండు చేతులా అందిపుచ్చుకున్నారు. ఇంగ్లండ్ బౌలర్లను చీల్చి చెండాడుతూ పరుగుల వరద పారించి.. భారత జట్టు రికార్డు విజయంలో భాగమయ్యా రు. ఈ నలుగురిలో సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ విజయ రహస్యం రంజీలే. దేశవాళీ క్రికెట్‌లో సెంచరీలతో హోరెత్తించి.. సెలెక్టర్ల దృష్టిలో పడ్డారు. ఉప్పల్ టెస్టులో దారుణంగా ఓడిన టీమిండియా 4-1తో సిరీస్ గెలుస్తుందని సగటు అభిమానులు ఎవరూ ఊహించి ఉండరు. కానీ, భారత జట్టు అద్భుతం చేసింది. కెప్టెన్ రోహిత్, కోచ్ రాహుల్ ద్రవిడ్‌ల నమ్మకాన్ని కుర్రాళ్లు నిలబెట్టుకున్నారు. ముఖ్యంగా యశస్వీ జైస్వాల్ వైజాగ్, రాజ్‌కోట్ టెస్టులో రెండు డబుల్ సెంచరీలో చెలరేగాడు. ఒకే సిరీస్‌లో అత్యధికంగా 26 సిక్సర్లతో రికార్డులు బద్ధలు కొట్టిన ఈ చిచ్చరపిడుగు.. ఐదు మ్యాచుల్లో 712 పరుగులు బాదేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు ఎగరేసుకుపోయాడు. ఇక ఓపెనర్ నుంచి మూడో స్థానంలో ఆడిన గిల్.. రన్ మెషీన్ విరాట్ కోహ్లీ లోటును పూడ్చడం ఎంత కష్టమో చవిచూశాడు. ఒక దశలో బెంచ్ మీదకు వెళ్లాల్సిన అతడు రాజ్‌కోట్, రాంచీ టెస్టులో బ్యాట్ ఝులిపించాడు.

## వందో టెస్టులో తిప్పేసి.. దిగ్గజాలను అధిగమించిన అశ్విన్




ధర్మశాల టెస్టులో సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అదిరిపోయే ప్రదర్శన చేశాడు. కెరీర్‌లో వందో టెస్టు లో సూపర్ స్పెల్‌తో దిగ్గజాల రికార్డు బద్ధలు కొట్టాడు. టర్నింగ్ పిచ్‌పై అశ్విన్ 9 వికెట్లతో ఇంగ్లండ్ నడ్డి విరిచాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ టాపార్డర్‌ను కూల్చి అరుదైన ఫీట్ సాధించాడు. వందో టెస్టులో ఐదు వికెట్లు తీసిన రెండో భారత బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. యశ్ కంటే ముందు అనిల్ కుంబ్లే ఈ ఫీట్ సాధించాడు. భారత లెజెండరీ స్పిన్నర్ అయిన కుంబ్లే 2005లో శ్రీలంకపై 89 రన్స్ ఇచ్చి ఐదు వికెట్లు తీశాడు. స్పిన్ దిగ్గజాలు ముత్తయ్య మురళీధరన్, దివంగత స్పిన్నర్ షేన్ వార్న్‌లు సైతం నూరో టెస్టులో ఐదు వికెట్లు పడగొట్టారు. 2002లో దక్షిణాఫ్రికాతో జరిగిన కేప్‌టౌన్ టెస్టులో వార్న్ 6/161తో రాణించాడు. ఇక.. మురళీధరన్ విషయానికొస్తే బంగ్లాదేశ్‌పై 6/54తో విజృంభించాడు. రెండో ఇన్నింగ్స్‌లో చెలరేగిన అశ్విన్.. ఇంగ్లండ్ ఓపెనర్లు బెన్ డకెట్(0), జాక్ క్రాలే(2) ఓలీ పోప్(19)లను ఔట్ చేశాడు. ఆ కాసేపటికే సూపర్ డెలివరీతో బెన్ స్టోక్స్(2), బెన్ ఫోక్స్(8)లను బౌల్డ్ చేసి 5 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. దాంతో, సుదీర్ఘ ఫార్మాట్‌లో 36సార్లు అశ్విన్ ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. ఇంగ్లండ్ నడ్డి విరిచిన ఈ స్పిన్ మాంత్రికుడు అనిల్ కుంబ్లే రికార్డు బద్ధలు కొట్టి..రిచర్డ్ హ్యాడ్లీతో సమానంగా నిలిచాడు. టెస్టుల్లో అత్యధికంగా 5 వికెట్లు తీసిన వాళ్లలో మురళీధరన్ సార్లు, షేన్ వార్న్‌లు టాప్‌లో కొనసాగుతున్నారు.

స్పిన్ ఉచ్చులో ఇంగ్లండ్

నామమాత్రమైన ఐదో టెస్టులో భారత్ తొలి రోజు నుంచే పట్టుబిగించింది. టాపార్డర్ దంచి కొట్టడంతో తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 477 పరుగులకు ఆలౌటయ్యింది. అనంతరం అశ్విన్, బుమ్రా విజృంభణతో భారత జట్టు ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో గెలుపొందింది. అశ్విన్ స్పిన్ ఉచ్చులో ఇంగ్లండ్ ఆటగాళ్లు విలవిలలాడగా.. హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేసిన జో రూట్(84) కుల్దీప్ యాదవ్ ఓవర్లో బౌండరీ వద్ద బుమ్రాకు దొరికాడు. దాంతో, ఇంగ్లండ్ 195 పరుగులకు కుప్పకూలింది. వరుసగా నాలుగో విజయంతో టీమిండియా 4-1తో సిరీస్ కైవసం చేసుకుంది. కుల్దీప్ యాదవ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', యశస్వీ జైస్వాల్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు అందుకున్నారు.

# భారీ ఆఫర్స్‌ను రిజెక్ట్ చేసిన శ్రీలీల!



పెళ్లి సందడి సినిమాతో కుర్రాళ్ల మనసుల్ని దోచుకుంది శ్రీలీల. ఆ తర్వాత రవితేజతో చేసిన ధమాకా సినిమా కూడా బ్లాక్‌బస్టర్ కావడంతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. వరుస ఆఫర్లు అందుకుంటూ టాలీవుడ్‌లో సెన్సేషన్‌గా మారింది. కానీ కొద్దిరోజులుగా ఆమెకు అదృష్టం కలిసి రావడంలేదు. గత ఏడాది 4 సినిమాలు రిలీజైతే.. భగవంత్ కేసరి మినహా మిగిలిన మూడు చిత్రాలు డిజాస్టర్‌గా నిలిచాయి. ఈ ఏడాది గుంటూరు కారం సినిమాతో మెప్పించినా.. అది కూడా యావరేజ్‌గానే మిగిలింది. దీంతో కొద్దిరోజులు బ్రేక్ తీసుకుని స్టడీస్‌పై ఫోకస్ చేయాలని ఫిక్సయ్యింది శ్రీలీల. ఈ క్రమంలోనే భారీ ఆఫర్లు వస్తున్నప్పటికీ సింపుల్‌గా నో చెప్పేస్తుందట. శ్రీలీల డ్యాన్సులకు ఇండస్ట్రీలో మంచి క్రేజ్ ఉంది. అందుకే స్పెషల్ సాంగ్స్‌లో చేయాలని కూడా శ్రీలీలకు ఆఫర్లు వస్తున్నాయి. ఇటీవల ఓ స్టార్ హీరో సినిమాలో శ్రీలీలతో ఐటెం సాంగ్ చేయించాలని మేకర్స్ భావించారు. ఇదే విషయమై శ్రీలీలను సంప్రదించి భారీ మొత్తంలో రెమ్యునరేషన్ కూడా ఆఫర్ చేశారు. కానీ ప్రస్తుతం సినిమాల్లో ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న తరుణంలో ఐటెం సాంగ్స్ చేయడం శ్రీలీలకు ఇష్టం లేదని తెలుస్తోంది. అందుకే కోట్లు ఇచ్చినా సరే ఐటెం సాంగ్స్ చేయనని శ్రీలీల చెప్పేసిందట. గతంలో పుష్ప 2 సినిమాలోనూ ఐటెం సాంగ్ కోసం అడిగితే రిజెక్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం శ్రీలీల ఎంబీబీఎస్ చదువుతూనే సినిమాలు చేస్తుంది. ఒకవైపు కెరీర్, మరోవైపు సినిమాలను బ్యాలెన్సింగ్ చేసుకుంటూ వెళ్తోంది. అయితే ఇప్పుడు ఎంబీబీఎస్ పరీక్షలు ఉండటంతో శ్రీలీల సినిమాల నుంచి బ్రేక్ తీసుకుంటుంది. అందుకే కొత్తగా వేరే సినిమాలను ఒప్పుకోవడం లేదు. ముందుగా ఒప్పుకున్న సినిమాలనే కంప్లీట్ చేస్తోంది.

# మరోసారి పేరు మార్చుకున్న మెగా హీరో



సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ తాజాగా నటించిన షార్ట్ ఫిలిం 'సత్య'. దీని స్పెషల్ ప్రీమియర్ షోను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో మీడియాకు ప్రదర్శించారు. నవీన్ విజయ్ కృష్ణ డైరెక్షన్‌లో ఈ షార్ట్ ఫిలింను రూపొందించారు. అయితే.. ఈ షార్ట్ ఫిలింలో సాయి ధరమ్ తేజ్, స్వాతిరెడ్డి కలిసి నటించారు. బలగం సినిమా నిర్మాతలు హర్షిత్ రెడ్డి, హన్షిత దీన్ని నిర్మించారు. షార్ట్ ఫిలిం ప్రీమియర్ షో తర్వాత సాయిధరమ్ తేజ్ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. మెగా హీరో సాయి ధరమ్ తేజ్ తన పేరును మార్చుకున్నట్లు తెలిపారు. ఇక నుంచి తన పేరు సాయి ధరమ్ తేజ్ కాదనీ.. సాయి దుర్గ తేజ్‌గా మార్చుకున్నట్లు చెప్పారు. తన పేరులో నాన్న ఇంటి పేరు ఎలాగూ ఉంటుందనీ.. పేరులో అమ్మ దుర్గ పేరు ఉండాలనే మార్చుకున్నట్లు సాయి తేజ్ చెప్పాడు. అమ్మ కూడా తనతో, తన పేరులో ఉండాలనే ఉద్దేశంతోనే పేరు సాయి దుర్గ తేజ్‌గా మార్చుకున్నానని మెగా హీరో తెలిపాడు. ఇక సినిమాల గురించి కూడా పలు విషయాలను పంచుకున్నాడు. తాను ఇప్పటికే నాగబాబు, పవన్ కళ్యాణ్‌తో కలిసి నటించానని చెప్పాడు. ఇక తాను చిరంజీవితో కలిసి స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పాడు. ఆ తర్వాత రామ్‌చరణ్ సహా ఇతర మెగా హీరోలతో కూడా కలిసి నటించాలని అనుకుంటున్నట్లు సాయి దుర్గ తేజ్ తెలిపాడు. ఈ మెగా హీరో నటిస్తోన్న గంజాయి శంకర్ సినిమా పక్కన పెట్టినట్లు వస్తున్న వార్తలు అవాస్తవం అని చెప్పారు. కొన్ని వెబ్‌సైట్స్ నిజాలు తెలుసుకోకుండా వార్తలు రాస్తున్నాయని పేర్కొన్నారు. గంజాయి శంకర్ సినిమా యథావిధిగా కొనసాగుతోందని మెగా హీరో సాయి దుర్గ తేజ్ వెల్లడించారు.


# పెళ్లి పీటలు ఎక్కబోతున్న 'బంగారం' హీరోయిన్



గతేడాది లాగే ఈ ఏడాది కూడా పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. ఇప్పటికే 2024లో పలువురు బాలీవుడ్ తారలు వివాహాబంధంతో ఒక్కటవ్వగా.. తాజాగా మరో నటి పెళ్లి చేసుకునేందుకు రెడీ అయిపోయింది. తెలుగులో బంగారం, వాన సినిమాలతో మెప్పించిన మీరా చోప్రా త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతుంది. ముంబైకి చెందిన రక్షిత్ అనే ప్రముఖ వ్యాపారవేత్తతో మీరా ఏడడుగులు వేయనుంది. గత కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్న ఈ జంట పెద్దల సమక్షంలో ఒక్కటి కాబోతుంది. తాజాగా ఈ వేడుకకు సంబంధించిన డేట్స్ కూడా వచ్చేశాయి. మార్చి 12న రాజస్థాన్ జైపూర్ లోని బ్యూనా విస్తా లగ్జరీ గార్డెన్ రిసార్ట్స్‌లో వీరి పెళ్లి జరగనుండగా.. కేవలం కుటుంబసభ్యులు, పలువురు బంధుమిత్రులు మాత్రమే హాజరుకానున్నారు. ఈ పెళ్లి వేడుక రెండు రోజులు జరుగనుండగా.. మార్చి 11న మెహందీ ఫంక్షన్, సాయంత్రం సంగీత్, మార్చి 12వ రోజు సాయంత్రం పెళ్లి, రాత్రికి రిసెప్షన్ జరగనుంది. మీరా చోప్రా 2016లో '1920: లండన్స చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 'గ్యాంగ్ ఆఫ్ గోస్ట్స్', 'సెక్షన్ 375స లో సినిమాల్లో కనిపించింది. అంతే కాకుండా తెలుగులోపవన్ కల్యాణ్ సరసన బంగారం, వినయ్ రాయ్ సరసన వానా చిత్రంలో నటించింది. ప్రస్తుతం మీరా సఫేద్ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# టీవీల్లోకి వచ్చేస్తున్న హనుమాన్

ఈ ఏడాది సంక్రాంతికి రిలీజైన హనుమాన్ సినిమా సంచలన హిట్ అందుకుంది. సూపర్ స్టార్ మహేశ్‌బాబు సినిమాతో పోటీ పడి మరీ సంక్రాంతి విన్నర్‌గా నిలిచింది. ఈ సినిమాను థియేటర్‌లో మిస్ అయిన ఆడియన్స్ ఓటీటీలోకి ఎప్పుడెప్పుడు వస్తుందా? అని ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ సినిమా మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న ఓటీటీలోకి వచ్చేస్తుందని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కానీ ఈ సినిమా ఓటీటీలోకి మాత్రం రాలేదు. దీంతో డిసప్పాయింట్ అయిన ప్రేక్షకులకు ఇప్పుడు షాకింగ్ అప్‌డేట్ వచ్చింది. హనుమాన్ మూవీ ఓటీటీలో కంటే కూడా ముందుగా టీవీలో టెలికాస్ట్ కానుంది. కలర్స్ సినిప్లెక్స్ హనుమాన్ సినిమా మార్చి 16వ తేదీన రాత్రి 8 గంటలకు ప్రసారం కానుంది. కేవలం హిందీలో మాత్రమే ఈ సినిమా టెలికాస్ట్ అవుతుంది. అదే సమయంలో జియో సినిమాలోనూ హిందీ వర్షన్ స్ట్రీమింగ్ కానుంది. దీనికి సంబంధించిన వివరాలను కలర్స్ సినీ ప్లెక్స్ సంస్థ ట్విట్టర్ (ఎక్స్)లో వెల్లడించింది. ఇదే విషయాన్ని డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కూడా ట్వీట్ కూడా చేశాడు. ప్రశాంత్ వర్మ డైరెక్షన్‌లో తేజా సజ్జా హీరోగా నటించిన హనుమాన్ సినిమా జనవరి 12వ తేదీన సంక్రాంతి కానుకగా విడుదలయ్యింది. 40 కోట్లతో తెరకెక్కించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 330 కోట్లకు పైగా కలెక్షన్లను రాబట్టింది. అయితే ఈ సినిమాకు థియేటర్స్‌లో వచ్చిన రెస్పాన్స్ చూసి 50 రోజుల తర్వాతే ఈ సినిమాను ఓటీటీలోకి తీసుకురావాలని మేకర్స్ భావించారు. ఈ క్రమంలోనే మార్చి 2వ తేదీన హనుమాన్ సినిమా ఓటీటీలోకి వస్తుందని అనుకున్నారు. కానీ మహాశివరాత్రి దగ్గరలోనే ఉండటంతో మార్చి 8న హనుమాన్ ఓటీటీలోకి వస్తుందని ప్రచారం జరిగింది.



Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com